మొదటిపేజీ తరువాయి...

# పటిష్టంగా రహదారుల నిర్మాణం

రాత్రిపూట డ్రైవర్ నిద్రపోయేందుకు ఒక సీటు కేటాయించాలి. ఈ విషయాలను ప్రైవేటు బస్సు యాజమాన్యాలకు స్పష్టం చేశాం' అని మంత్రి వెల్లడించారు. బస్సు ప్రమాదాల నియంత్రణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం మంగళవారం సచివాలయంలో సమీక్షించింది. రహదారుల వెంబడి స్పీడ్ గన్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం ఇప్పటికే రూ.40 కోట్లు మంజూరుచేసింది. డ్రైవర్‌ను, ఎదురుగా వచ్చే వాహన కదలికల్ని అంచనా వేసేలా ప్రతి బస్సులో రెండు కెమెరాలు ఏర్పాటుచేయాలని ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలను ఆదేశించాం' అని వివరించారు. 'కర్నూలు, మారేడుమిల్లి, మార్కాపురం బస్సు ప్రమాదాలకు మానవ తప్పిదమే కారణమని తేలింది.

# రూ.185 కోట్లతో విజయవాడ స్టేడియం అభివృద్ధి మంత్రి మండిపల్లి..

**వందల కోట్లతో అభివృద్ధి..** ఈ స్టేడియం అభివృద్ధి కోసం ఖేలో ఇండియా ద్వారా రూ.20 కోట్లు, శాప్ ద్వారా మరో రూ.20 కోట్లు.. అలాగే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.160 కోట్లను మూడు దశల్లో ఖర్చు చేయనుందని మంత్రి మండిపల్లి తెలిపారు. విజయవాడకు తలమానికంగా నిలిచిన ఈ స్టేడియం గత ప్రభుత్వ పాలనలో ఐదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైందని మంత్రి మండిపడ్డారు. ప్రస్తుతం ఎంపీ కేశినేని శివనాథ్ నాయకత్వం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, శాప్ సమన్వయంతో దీని అభివృద్ధికి జీవో తీసుకు రావడం జరిగిందని చెప్పారు. విజయవాడ స్టేడియం అభివృద్ధితోపాటు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా క్రీడల వికాసానికి ఎంపీ అపూర్వ కృషి చేస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం మంత్రులు, ఎంపీలు నిరంతరం కేంద్ర మంత్రులను కలిసి ఏపీకి కావాల్సిన నిధులను సాధిస్తున్నారని కొనియాడారు.

**విజయవాడకే తలమానికంగా.. :** ఆంధ్ర ప్రదేశ్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా విజయవాడ ఉందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. రాష్ట్ర రాజధానిగా అమరావతికి శాశ్వత గుర్తింపు రావడంతో విజయవాడకు మహర్దశ పట్టనుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అమరావతి ప్రాంతంతో పాటుగా విశాఖ, తిరుపతి, విజయవాడ నగరాల్లో క్రీడా వసతులు మెరుగవుతున్నాయని చెప్పుకొచ్చారు. విజయవాడ ఐజీఎంసీ స్టేడియాన్ని సుమారు రూ.185 కోట్ల వ్యయంతో మూడు దశల్లో అభివృద్ధి చేయనున్నట్లు ఎంపీ వెల్లడించారు. అమరావతి స్పోర్ట్స్ సిటీ కానుందని, స్పోర్ట్స్ యూనివర్శిటీ కూడా ఏర్పాటు కానుందని ఆయన పేర్కొన్నారు.

అమరావతిలో 2,500 ఎకరాల్లో భారీ స్పోర్ట్స్ సిటీని నిర్మించాలని సీఎం చంద్రబాబు కృత నిశ్చయంతో ఉన్నారని శివనాథ్ తెలిపారు. మహిళా క్రీడాకారులను మరింతగా ప్రోత్సహిం చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని చెప్పారు.

# ఖరీఫ్ సీజన్‌లో న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,534 కోట్లు..

96 నెలల్లో పూర్తవు తుందని అంచనా వేశారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజావ్ జిల్లాలో 1200 మెగావాట్ల కళాయి-2 హైడ్రో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.14,105.83 కోట్లు కేటా యిస్తూ కేంద్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

# టీడీపీ సమావేశాల నిర్వహణలో నిర్లక్ష్యం

నుంచి గ్రీవెన్స్ నిర్వహించని ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ పట్ల నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఇచ్చిన కార్య క్రమాలు కచ్చితంగా నిర్వహించాలని లోకేశ్ హుకుం జారీ చేశారు. ఇకముందు ఇలానే వ్యవహారిస్తే ఉపేక్షించేది లేదని లోకేశ్ స్పష్టం చేశారు. కష్టపడిన వారిని గుర్తిం చాలనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. నేతల పనితీరే ఇక్కడి వరకు రావడానికి కారణమని చెప్పారు. పార్టీ పిలుపు నిచ్చిన కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తే పార్టీ వందేళ్లు ఉంటుందని తెలిపారు. 'మై టీడీపీ యాప్' టాప్ 10 ఫెర్ఫార్మర్స్‌తో మంత్రి లోకేశ్ ఆత్మీయ భేటీ అయ్యారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశర చేశారు. యాప్ సమర్థ వినియోగం పట్ల ఉత్తమ కార్యకర్తలను లోకేశ్ ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించడమే తమ సిద్ధాంత మని లోకేశ్ అన్నారు. పార్టీకి అండగా నిలిచిన వారిని ఎప్పటికీ విస్మరించేది లేద న్నారు. 'మై టీడీపీ యాప్' టాప్-10 ఫెర్మార్మర్లతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 'మై టీడీపీ యాప్' సమర్థ వినియోగం, పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడంపై మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. మీ పని తీరే ఇక్కడి వరకు రావడానికి కారణమంటూ కొని యాడారు. ఉత్తమ కార్యకర్తలను ఘనంగా సత్క రించారు. అనంతరం ప్రతి ఒక్కరినీ ఆత్మీ యంగా పలకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ కోసం మరింతగా కష్టపడాలని, టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని మంత్రి లోకేశ్ భరోసా కల్పించారు.

# బిజెపి చెప్పుచేతల్లో ఎన్నికల సంఘం

కుమార్ ఇక్కడి నుంచి వెళ్లిపోండి అని అవమానించినట్లుగా టిఎంసి బృందం వెల్లడించింది. టిఎంసి బృందానికి జరిగిన అవమానంపై ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ స్పందించారు. ఎన్నికల సంఘం బిజెపికి అనుకూలం. బిజెపి చెప్పినట్టే పనిచేస్తుంది. బిజెపి నుంచి నేరుగా అందే ఆదేశాలను ఇసి తీసుకుంటుంటోందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఈ విషయం ఇప్పుడు బహిరంగమైంది. ఇది అత్యంత దురదృష్టకరం అని కేజ్రీవాల్ ఎక్స్ పోస్టులో ఇసిని విమర్శించారు.

## విశాఖ వేదికగా రాష్ట్ర ఆదాయం గణాంకాలపై ఆల్ ఇండియా వర్క్‌షాప్

ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. భారత ప్రభుత్వం గణాంక మరియు కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ (MoSPI) పరిధిలోని నేషనల్ అకౌంట్స్ డివిజన్ (NAD), నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ (NSO), న్యూఢిల్లీ సంయుక్తంగా ఈ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నాయి.నూతన ప్రామాణిక సంవత్సరం (2022-23) ఆధారంగా రాష్ట్ర ఆదాయం అంచనాలు, గణన విధానాలు, డేటా సమీ కరణలో మార్పులు, సవరణలపై ఈ వర్క్‌షాప్‌లో సవివరంగా చర్చించ నున్నారు. రాష్ట్రాల మధ్య సమన్వయం పెంపొందించడం, గణాంకాల నాణ్యతను మెరుగుపరచడం ఈ వర్క్‌షాప్ ముఖ్య లక్ష్యాలుగా అధికారులు తెలిపారు.

## ఇరాన్-అమెరికాల మధ్య కాల్పుల విరమణను స్వాగతిస్తున్నాం




**న్యూఢిల్లీ :** ఇరాన్-అమెరికాల మధ్య రెండు వారాల కాల్పుల విరమణను భారత్ స్వాగతించింది. పశ్చిమాసియాలో శాశ్వత శాంతి కోసం "ఉద్రిక్తతలను తగ్గించాలి, చర్చలు, దౌత్యం" కోసం పిలుపునివ్వాలని సూచించింది. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. "కాల్పుల విమరణను మేము స్వాగతిస్తున్నాము. ఇది పశ్చిమాసియాలో శాశ్వత శాంతికి దారితీస్తుందని ఆశిస్తున్నాము. మేము గతంలో, నిరంతరం స్పష్టం చేసినట్లుగా.. కొనసాగు తున్న సంఘర్షణలకు త్వరగా ముగింపు పలకడానికి ఉద్రిక్తతలను తగ్గించడం, చర్చలు, దౌత్యం చాలా అవసరం" అని ఆ ప్రకటనలో పేర్కొంది. "ఈ సంఘర్షణలతో ఇప్పటికే ప్రజలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ప్రపంచ ఇంధన సరఫరా, వాణిజ్య నెట్‌వర్క్‌లకు అంతరాయం కలిగించింది. హార్ముజ్ జలసంధి నుండి నిరాటంకమైన నౌకాయాన స్వేచ్ఛ, ప్రపంచ వాణిజ్య ప్రవాహం కొనసాగు తుందని మేము ఆశిస్తున్నాము" అని తెలిపింది.

# భవానీపూర్ లో మమత నామినేషన్



**కోల్‌కతా, ఏప్రిల్ 08 :** పశ్చిమ బెంగాల్ లో అసెంబ్లీ ఎన్నికల హడావుడి నెలకొంది. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్య మంత్రి మమతా బెనర్జీ తన సొంత నియోజకవర్గం భవానీ పుర్ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. తన జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైందని ఈ సందర్భంగా ఆమె వ్యాఖ్యా నించారు. నామినేషన్ వేయడానికి ముందు ఖాళీఘాట్‌లోని నివాసం నుంచి అలీపుర్ సర్వే భవనం వరకు ఆమె రోడ్‌షో నిర్వహించారు. ఈ క్రమంలో ఆమె మద్దతుదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఆమె ఇక్కడ నామినేషన్ పత్రా లను సమర్పించారు. ఆ తర్వాత ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. 'నేను పుట్టింది, పెరిగింది భవానీపుర్‌లోనే. నా జీవితంలో అంతా ఇక్కడినుంచే మొదలైంది' అని వ్యాఖ్యానించారు. మొత్తం 294 స్థానాల్లోనూ టీఎంసీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలను కోరారు. ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (సర్)లో భాగంగా.. పలువురి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడంపై మమత ఆందోళన వ్యక్తంచేశారు. 'ఓటర్ల జాబితా నుంచి అనేకమంది పేర్లను తొలగించడం నాకు చాలా బాధ కలిగిస్తోంది. ఓటరు తుది జాబితా ఇంకా ఎందుకు విడుదల చేయలేదో నాకు అర్థంకావడం లేదు. దీనికి వ్యతిరేకంగా మేం మళ్లీ కోర్టును ఆశ్రయిస్తాం' అని అన్నారు. భవానీపుర్ నుంచి మమత మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. దీదీకి కంచుకోటగా ఉన్న ఈ నియోజకవర్గం నుంచి భాజపా తన అభ్యర్థిగా సువేందు అధికారిని బరిలోకి దింపింది. ఇక, బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23, 29న రెండు విడతలుగా జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు ఉండనుంది.

# తెలంగాణలో మరో రెండు ఎయిర్‌పోర్టులు

### - వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు త్వరలో శంకుస్థాపన

### - వెల్లడించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



**హైదరాబాద్, ఏప్రిల్ 08 (నేటి మనదేశమ్) :** తెలంగాణ ప్రజలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో మరి కొన్ని రోజుల్లో రెండు నూతన విమానాశ్రయాలు నిర్మించ బోతున్నట్లు ప్రకటించారు. వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎయిర్‌పోర్టులు నిర్మించనున్నట్లు తెలిపారు. వరంగల్ విమానాశ్రయానికి మూడు నెలల్లో శంకుస్థాపన జరగనుందని కేంద్ర మంత్రి శుభవార్త చెప్పారు. అలాగే ఆదిలాబాద్‌లోనూ మరో కొత్త ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని కేంద్ర రక్షణ శాఖ నిర్ణయం తీసుకుందని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఆదిలాబాద్‌లో రక్షణ శాఖకు చెందిన 360 ఎకరాల్లో నూతన ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ పేర్కొన్నారు. ఈ విమానాశ్రయాన్ని రక్షణ శాఖ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. రక్షణ శాఖకు సంబంధించి శిక్షణ కోసం ఈ విమానాశ్రయాన్ని వినియోగించు కోవాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించినట్లు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. అదే విమానాశ్రయంలో పౌర విమానయాన శాఖ టెర్మినల్ నిర్మాణం చేసుకునేందుకు రక్షణ మంత్రి అంగీకారం తెలిపారని ఆయన చెప్పారు. రక్షణ శాఖ అవసరాలతోపాటు సాధారణ విమాన సర్వీసులు కూడా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారు. ఈనెల 17వ తేదీన అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం రక్షణ శాఖ తుది నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణం ప్రారంభం కానుందంటూ తీపి కబురు చెప్పారు. సుమారు 430 ఎకరాలుంటే ఎయిర్ బస్ రాకపోకలకు వీలుగా విమానాశ్రయం ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు. ఇదే విషయంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. వరంగల్ విమానాశ్రయానికి సంబంధించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్ స్ట్రిప్ ఉందని.. ఆ స్థలంలో నూతన విమానాశ్రయం కట్టాలని చాలా కాలంగా డిమాండ్ ఉందని చెప్పుకొచ్చారు. ఈ విషయంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి చర్చించినట్లు కిషన్ రెడ్డి తెలిపారు.

# హోంగార్డుల సమస్యలు పరిష్కరించండి

### సీఎం చంద్రబాబుకు ఏపీ బీజేపీ చీఫ్ లేఖ



**అమరావతి, ఏప్రిల్ 08 (నేటి మనదేశమ్)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం హోం గార్డులు.. విధి నిర్వహణలో భాగంగా పోస్టింగ్ కారణంగా తమ సొంత ఊళ్లకు దూరంగా ఉంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. వారిలో చాలా మంది ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో సేవలందిస్తుండగా.. వారి కుటుం బాలు తెలంగాణలో నివసిస్తున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన సుమారు 200 మంది హోం గార్డులు ప్రస్తుతం ఏపీలో పని చేస్తున్నారని వివరించారు. అందువల్ల వారు తీవ్ర వ్యక్తిగత, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొ న్నారు. దీనితోపాటు నైతిక స్థైర్యాన్ని సైతం వారు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ సముద్ర తీర ప్రాంతంలోకి తమిళనాడుకు చెందిన జాలర్లు బోట్లు ద్వారా చొచ్చుకొచ్చి స్థానికులను తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పీవీఎన్ మాధవ్ తెలిపారు. ఈ రెండు సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ లేఖ ద్వారా తీసుకెళ్లారు. ఈ లేఖను ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ బుధవారం అమరావతిలో విడుదల చేశారు. పరస్పర ప్రాతిపదికన రాష్ట్రాల మధ్య బదిలీకి వీలు కల్పించడం ద్వారా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న హోం గార్డుల సమస్యలను పరిష్కరించడంలో సహాయపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదే విధంగా పొరుగున ఉన్న తమిళనాడు లోని కడలూరు, కారేకల్‌కు చెందిన జాలర్లు ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, ఒంగోలు, బాపట్ల ప్రాంతాలకు వచ్చి స్థానిక మత్స్యకారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ లేఖలో సీఎం చంద్రబాబుకు మాధవ్ వివరించారు. శాంతిభద్రత లకు భంగం కలిగించేలా ఇప్పటికే పలు సంఘటనలు అక్కడ జరిగాయని తెలిపారు. తమిళనాడుకు చెందిన మత్స్యకారులు స్పీడు బోట్లతో ఆంధ్ర తీర ప్రాంతంలో మత్స్య సంపదను దోచుకుంటున్నారని విమర్శించారు. ఈ ఏడాది మార్చిలో నెల్లూరు జిల్లా జువ్వలదిన్నె ప్రాంతంలో అక్రమంగా సంచరిస్తూ దౌర్జన్యానికి పాల్పడుతున్న తమిళనాడు జాలర్ల బోట్లను అక్కడ స్థానికులు నిర్బంధించారని పీవీఎన్ మాధవ్ గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతోపాటు స్థానిక అధికారుల తోడ్పాటుతో ఆ బోట్లను రాత్రికి రాత్రే విడుదల చేశారని చెప్పారు. తమిళనాడుకు చెందిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. అక్రమంగా ఆంధ్ర తీర ప్రాంతంలో సంచరిస్తూ స్థానికులను భయ భ్రాంతులకు గురి చేస్తున్న తమిళనాడు జాలర్లలపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు పీవీఎన్ మాధవ్ లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

# కోర్టు తీర్పు వచ్చే వరకు ఆగలేరా

### - అప్పుడే వెళ్లి రైతులను వేధించాలా

### - హైడ్రా తీరుపై మండిపడ్డ మందకృష్ణ మాదిగ



**సంగారెడ్డి, ఏప్రిల్ 08 :** ఐలాపూర్‌లోని సర్వే నంబర్ -1 నుంచి 220 వరకు గల 1265 ఎకరాల భూమి భూ వివాదంలో పేద రైతులను హైడ్రా ఇబ్బంది పెట్టడం సరికాదని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివాదాస్పద భూములతో సంబంధం లేని రైతులను భయభ్రాంతులకు గురిచేయటం దారుణమని మంద కృష్ణ మాదిగ చెప్పారు. కోర్టు పరిధిలో ఉన్న కేసుల్లో తీర్పు వచ్చేంతవరకు హైడ్రా అధికారులు సంయమనం పాటించాలని సూచించారు. ఈ మేరకు హైడ్రాపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ షాకింగ్ కామెంట్స్ చేశారు. బుధవారం అమీన్ పూర్ మండలం ఐలాపూర్ గ్రామంలోని వివాదంలో ఉన్న భూముల రైతులను మంద కృష్ణ మాదిగ, హైకోర్టు అడ్వకేట్ ముఖీం పరామర్శించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడారు. కోర్టు పరిధిలో లేని భూములకు సంబంధించిన రైతుల జోలికి హైడ్రా, రెవెన్యూ అధికారులు రావొద్దని కోరారు. రైతులకు ఉన్న లీగల్ హక్కులకు భంగం వాటిల్లితే సహించ బోమని హెచ్చరించారు. ఏదైనా కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా దృష్టి పెడితే ఏ సమస్య ఉండదని తెలిపారు. హైడ్రా తన పరిధిలో పనిచేస్తుందా, అతిక్రమిస్తుందా అనే అంశంపై ఒకసారి ముఖ్యమంత్రి పరిశీలించాలని అన్నారు. హైడ్రా పరిధిలో ఉన్న భూ వివాదాలు పరిష్కారానికి ప్రత్యేక కోర్టు అవసరం ఉందని చెప్పుకొచ్చారు. హైడ్రా అనవసర జోక్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని మంద కృష్ణ మాదిగ పేర్కొన్నారు.

# ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణయే ఎటిఎం

- ఢిల్లీకి గులంగిరీ చేస్తోన్న రేవంత్ ప్రభుత్వం
- కొత్త పార్టీతో సామాన్యలకు అండగా నిలుస్తాం
- కాంగ్రెస్ అవినీతిపై ఇక నిరంతరంగా నిలదీస్తాం
- ఏప్రిల్ 25 చరిత్రను మార్చే రోజు అవుతుంది
- జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు




**హైదరాబాద్, ఏప్రిల్ 08 (నేటి మనదేశమ్) :** దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చినా సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయపడుతున్నారని సెటైర్లు గుప్పించారు. బుధవారం తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు చేరారు. కండువా కప్పి జాగృతిలోకి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. రాసి పెట్టుకోండి.. తెలంగాణ భవిష్యత్, చరిత్రను మార్చే రోజు ఏప్రిల్ 25 అవుతోందని కవిత ఉద్ఘాటించారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. పప్పన్నం తింటాం, ప్రజల మధ్యలో ఉంటామని.. వారితోనే కలిసి పనిచేస్తామని మాటిచ్చారు. సామాన్యులతో, సామాన్యుల కోసం, సామాన్యులే ఉండేలా రాజకీయం తెస్తామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యల గురించి ప్రశ్నించేదెవరు అంటే ప్రతినోట జాగృతియే అనే మాట వస్తోందని చెప్పారు. ప్రజల సమస్యల గురించి కాంగ్రెస్ హై కమాండ్‌ని పైసలు అడిగితే నో రాహుల్ జీ అని రేవంత్‌రెడ్డికి సమాధానం చెబుతున్నారని అన్నారు. కానీ కేరళ ఎన్నికల కోసం ఎంత ఖర్చయినా పెడుతున్నారని విమర్శించారు.

# నేటి మనదేశమ్ సంపాదకీయం

## ప్రపంచాన్ని బలి చేసిన ట్రంప్ యుద్ధోన్మాదం !

అమెరికా-ఇజ్రాయిల్ చేసిన యుద్ధంతో సాధించిందేమిటి? ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను కుదేలు చేసిన ఈ ఇరు దేశాల నేతలు ఇప్పుడు చిద్విలాసంగానే ఉన్నారు. ఇరాన్‌ను సర్వనాశనం చేయాలని చూసి చేతులు కాల్చుకున్నారు. కానీ ప్రపంచ దేశాలు ఆయిల్, గ్యాస్ దొరక్క విలవిల్లాడాయి. ధరలు పెరిగాయి. విమానాలు రద్దయ్యాయి. ఎక్కడికి పోవాలన్నా విమాన ధరలు అందనంతగా పెరిగాయి. ఇంత విధ్వంసం చేసిన ట్రంప్ ..ఇప్పుడు తాత్కాలికంగా రెండు వారాలు యుద్ధాన్ని వాయిదా వేస్తున్నట్లుగా ప్రకటించారు. నిజానికి శాశ్వతంగా యుద్ధాన్ని ఆపేసి, ఇరాన్ సహా నష్టపోయిన దేశాల పునర్నిర్మాణంలో పాల్గొనాలి. ఇరాన్ అధినేత ఖమేనీని అంతమొందించి, ఇరాన్‌పై బాంబు దాడులు చేసి సాధించింది మాత్రం శూన్యం. ఓ రకంగా చెప్పాలంటే ఈ యుద్ధంలో ట్రంప్ ప్రథమ దోషి. తరవాతి స్థానం నెతన్యాహూది. వీరి యుద్ధ కాంక్షకు, నిరంకుశ వైఖరికి ప్రపంచ దేశాలు అల్లాడాయి. బాంబు దాడులకు ప్రతిస్పందనగా ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసివేసింది. దాంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అల్లకల్లోలమైపోతోంది. చమురు ధరలు పెరిగాయి. చమురు అందకుండా పోయింది. నౌకలు ఎక్కడికక్కడే నిలిచి పోయాయి. డాలర్ల లెక్కలో ముడిచమురు ధరలు పెరిగిపోయాయి. దాని వెనువెంటనే ఇతర దేశాల కరెన్సీల, ముఖ్యంగా ఆసియా దేశాల కరెన్సీల విలువలు పడిపోవడం మొదలైంది. దీని ఫలితంగా సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో కన్నా ఎక్కువ మోతాదులో మూడవ ప్రపంచ దేశాలలో ద్రవ్యోల్బణం పెరిగిపోతోంది. ఇలా ద్రవ్యోల్బణం పెరిగిపోవడం వలన ప్రజల కొనుగోలు శక్తి హరించుకుపోతోంది. అందువలన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆర్థికమాంద్య ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. చమురుకు కొరత ఏర్పడినందువలన ఎరువుల ఉత్పత్తి తగ్గిపోయింది. దాంతో ఆ ఎరువుల కొరత ఏర్పడింది. దాని ఫలితంగా ఆహారధాన్యాల ఉత్పత్తి దెబ్బ తింటోంది. ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాలలో దుర్భర పరిస్థితుల మధ్య శ్రామిక ప్రజానీకం చిక్కుకుపోతున్నారు. ఇలా ట్రంప్ సాధించిన ఘనతలకు ఇవన్నీ నిదర్శనాలుగా చెప్పుకోవాలి. ఈ సంక్షోభానికి దారి తీసిన చట్టవిరుద్ధమైన, అనైతికమైన యుద్ధానికి ముగింపు తాత్కాలికం కారాదు. శాశ్వతంగా యుద్ధాన్ని ముగించేందుకు బేషరతుగా ట్రంప్ అడుగులు వేయాలి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చమురు చాలా చిన్న విషయమే అయినా, చమురు ధరల పెరుగుదల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత స్థాయిలో ప్రభావం చూపడం చూస్తున్నాం. ఎందుకంటే చమురు చుట్టే అన్నీ పెనవేసుకుని ఉన్నాయి. సామ్రాజ్యవాద విస్తరణ, ఆక్రమణ యత్నాలకు ప్రధాన కారణం ముడిపదార్థాల మీద అదుపు సంపాదించడమేనని ఇప్పుడు వేరుగా చెప్పాల్సిన పనిలేదు. వెనెజువెలా తరవాత ఇరాన్‌పై దాడి సులభంగా అవుతుందనుకున్న ట్రంప్‌కు ఇదొక పెద్ద షాక్. ఇకముందు ప్రపంచ దేశాలపై దాడులు చేస్తే ఆయా దేశాలు ఎదురుదాడికి సిద్ధంగా ఉంటాయని ట్రంప్ బుద్ధి తెచ్చుకోవాలి. ప్రస్తుత పరిణామాలు ఈ విషయాన్నే బలపరుస్తున్నాయి. ప్రపంచ చమురు ఉత్పత్తుల్లో-ముడి చమురు మాత్రమే కాక దాని నుంచి వచ్చే వివిధ ఉత్పత్తులన్నీ కలుపుకుని-20 శాతం మాత్రమే హోర్ముజ్ జల సంధి ద్వారా రవాణా అవుతుంది. రవాణాకు ఆటంకం ఏర్పడింది. ఇంత చిన్న విషయానికే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇంత పెద్ద స్థాయిలో సంక్షోభం తలెత్తిందంటే చమురు వంటి ముడిసరుకు ఎటువంటి కీలక పాత్ర పోషిస్తోందో బోధపడుతోంది. అంత కీలకమైన పాత్ర పోషించగలగడానికి కారణం చమురు విశ్వవ్యాప్త వాణిజ్య వస్తువు కావడమే అని గుర్తించాలి. అది ఆర్థిక ఇబ్బందులను సృష్టించగలిగే అవకాశం ఎక్కువగా కలిగి ఉంది. దాని ధర పెరగడం వలన కలిగే ద్రవ్యోల్బణ ప్రభావం అంతే తీవ్రంగా ఉంటుంది. ముడి చమురు ధరలో 10 శాతం పెరుగుదల ఉంటే కలిగే ప్రభావం తక్కువగా ఉంటుంది. ముడిచమురు ధరలో వచ్చే మార్పు ఆర్థిక వ్యవస్థ మీద ఇంతటి తీవ్ర ప్రభావాన్ని కలిగించగలదని ఈ నెల రోజుల్లో మనకు అనుభవంలోకి వచ్చింది.డాలర్ విలువ ముడిచమురు విలువతో ముడిపడిపోయి వుంది. అందుకే డాలర్ ఆధిపత్యం కొనసాగేందుకు అమెరికా డాలర్లను ముద్రించి విడుదల చేస్తోంది. ఆ డాలర్లను స్వీకరించడానికి, వాటి విలువను అంగీకరించడానికి ప్రపంచం కూడా సుముఖంగానే ఉంది. అందుచేత ఇప్పుడు ప్రపంచం అంతా డాలర్లు ఎక్కడబడితే అక్కడ ఉన్నాయి. ఈ పరిస్థితిలో డాలర్ ప్రమాణం ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి దాపురిస్తే మొత్తం పెట్టుబడిదారీ ప్రపంచ స్థిరత్వమే ప్రమాదంలో పడుతుంది. అందుచేత చమురు-డాలర్ ప్రమాణాన్ని నిలబెట్టుకోవడం మరింత కీలకంగా మారింది. అలా నిలబెట్టుకోడానికే చమురును ఉత్పత్తి చేసే దేశాల మీద రాజకీయ ఆధిపత్యాన్ని చెలాయించడానికి అమెరికా పూనుకుంటోంది. అందుకే దాడులుకు తెగిస్తోంది. ముడి చమురుపై పెత్తనం కోసం చేస్తున్న యుద్ధంగా దీనిని యూడాలి. ఇరాన్‌లో ప్రభుత్వాన్ని గద్దె దించేసి తన తొత్తు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలనన్న ధీమాతో అమెరికా ఇరాన్ మీద దాడికి దిగింది. అయతుల్లా ఆలీ ఖమేనీతో సహా ఇరాన్ ఉన్నతాధికారులను అంతం చేసి, ఇరాన్‌ను తన చెప్పుచేతల్లోకి తెచ్చుకోవాలని, అందుకు ఇజ్రాయిల్‌ను వాడుకోవాలని అమెరికా చూసింది. తన డాలర్ సర్వాధిపత్యాన్ని మరింత బలపరుచుకోవాలన్న ఉద్దేశంతో అమెరికా చేసిన ఈ ప్రయత్నం బెడిసి కొట్టిందనే చెప్పాలి. అయితే ప్రపంచం మాత్రం మూల్యం చెల్లించుకుంది. ఇప్పటికైనా ట్రంప్ కళ్లు తెరవాలి. యుద్ధోన్మాదం నుంచి బయటపడాలి.

## జాతీయ గణాంక కార్యాలయాన్ని సందర్శించిన కేంద్ర కార్యదర్శి డా.సౌరభ్ గార్గ్



**విశాఖపట్నం, నేటి మనదేశమ్ ప్రతినిధి, ఏప్రిల్ 08 :** భారత ప్రభుత్వ కేంద్ర గణాంక, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ కార్యదర్శి డా. సౌరభ్ గార్గ్ బుధవారం విశాఖపట్నంలోని జాతీయ గణాంక కార్యాలయాన్ని సందర్శించారు. దేశవ్యాప్తంగా ఏప్రిల్ నుంచి ప్రారంభం కానున్న నేషనల్ హౌస్‌హోల్డ్ ఇన్‌కమ్ సర్వే ఫీల్డ్ వర్క్‌ను క్షేత్ర స్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించి, అమలు విధానంపై అధికారులతో సమీక్షించారు. సర్వే నిర్వహణలో ఖచ్చితత్వం, సమగ్రత, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. దేశవ్యాప్తంగా చేపట్టనున్న ఈ సర్వే విజయవంతం కావడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొంటూ, ప్రతి కుటుంబం సర్వేలో పాల్గొని నిజమైన సమాచారం అందించాలని ఈ సందర్భంగా సౌరభ్ గార్గ్ కోరారు. డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డి. సతీష్, జాయింట్ డైరెక్టర్ రజత్, అసిస్టెంట్ డైరెక్టర్ పి. రాజశేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రేపు శుక్రవారం విద్యుత్ సరఫరా లో అంతరాయం

**భీమునిపట్నం ఏప్రిల్ 08 నేటి మనదేశమ్ :** భీమిలి మండలం 33కేవీ దాకమర్రి, 11కేవీ దాకమర్రి,ఎస్ ఎస్ హెచ్ క్యూ మరియు 11కేవీ దాకమర్రి ఇండస్ట్రైల్ ఫీడర్ లైన్ మరమ్మతులు మరియు చెట్లు కొమ్మలు తొలగింపు కారణంగా శుక్రవారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 4గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం జరుగుతుందని బి.సింహాచలం నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ జోన్ 3, బుధవారం శ్రీ తెలియజేశారు.దిగువ తెలిపిన ప్రాంతాలు టి.నగరపాలెం, మజ్జివలస, కృష్ణంరాజు పేట, సింగనబంద, లక్ష్మీపురం, నారాయణ రాజు పేట,మద్దిల పేట,బి.విజయ రామాపురం, దాకమర్రి విలేజ్,రఘు ఇంజినీరింగ్ కళాశాల,ఎన్ ఎస్ ఆర్ ఐ టి కాలేజీ, చాయిస్ కంపెనీ,ఎవరెస్ట్ కంపెనీ, తిరుపతి ప్లే ఉడ్,ఎమ్ బి ఏ కాలేజీ,రాయల్ తండూ రి హోటల్,సప్తగిరి స్టోన్ క్రసర్,ఎల్ ఎమ్ ఆర్ బ్రిక్ ఇండస్ట్రీ,టోల్గేట్,గణేష్ కాంపౌండ్ వాల్స్, శ్రీ కల్ప ఇండస్ట్రి,కందుకూరి క్రికెట్ స్టేడియం, భూమాత లే అవుట్, సుకుమార్ షాప్స్, వైఎస్సార్ కాలనీ దాకమర్రి జంక్షన్, తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా కోరారు.

## గ్రామ గ్రామాన బిజెపి జెండా ఎగరాలి

### - అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్



**పెందుర్తి, ఏప్రిల్ 08 (నేటి మనదేశమ్) :** దేశంలోని ప్రతి ఊరు, వాడలోను బిజెపి జెండా ఎగరాలని, పార్టీ నాయకులు ఆ విధంగా కృషి చేయాలని అనకాపల్లి ఎంపీ, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ నాయుడు బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా పెందుర్తి మండల పరిషత్ కార్యాలయం సమీపంలో ఆ పార్టీ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం సమన్వయ కర్త గొర్లె రాము నాయుడు ఏర్పాటుచేసిన పార్టీ జెండాను మంగళవారం సాయంత్రం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తోందని, గత 12 ఏళ్లలో దేశంలోని అన్ని ప్రాంతాలు సమగ్ర అభివృద్ధి చెందాయని వెల్లడించారు. ప్రపంచంలో భారతదేశ ఖ్యాతి గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందడంతో పాటు ప్రజలందరూ వ్యక్తిగతం గాను అభివృద్ధి చెందుతున్నారని వివరించారు. ఈ ఒరవడి కొనసాగాలంటే ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ సుదీర్ఘకాలం పాలన సాగించా లన్నారు. కూటమికి ప్రజలందరూ మద్దతు తెలపాలని ఈ సందర్భంగా సీఎం రమేష్ విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు బిజెపి ఇంచార్జ్ గొర్లె రామునాయుడు మాట్లాడుతూ ఎంపీ సీఎం రమేష్ నాయకత్వంలో అనకాపల్లి నియోజకవర్గం గణనీయమైన అభివృద్ధి సాదిస్తోందని తెలిపారు. నియోజకవర్గంలో ఏ ప్రాంతానికి ఏ అవసరం వచ్చినా ఎంపీ సీఎం రమేష్ ముందుకు వచ్చి పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. సీఎం రమేష్ నాయకత్వంలో అనకాపల్లి జిల్లాకు పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని నిరుద్యోగులకు ఉద్యోగాలు చేకూరుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా రామునాయుడు ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి ఎంపీ సీఎం రమేష్ కు యువత ఘన స్వాగతం పలికారు. అలాగే పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని బిజెపికి మద్దతు పలికారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, సీనియర్ నాయకులు చొక్కకుల వెంకటరావు, ముమ్మన దేముడు, నాదెళ్ల జ్యోతి, సురేంద్ర మోహన్, టిడిపి నాయకులు మాలతి నగేష్, అవగడ్డ జ్యోతి అప్పలనాయుడు, రెడ్డి నారాయణ రావు, చిక్కాల సతీష్ పెందుర్తి వేపగుంట మండల అధ్యక్షులు నాబర్తి వెంకటరమణ 96వ వార్డు అధ్యక్షులు కొణతాల హరీష్ పీఎం విశ్వకర్మ స్టేట్ కో-కన్వీనర్ దిమిలి రాజేష్ వార్డు ప్రధాన కార్యదర్శి శరగడం యశోదకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి ఆరు మేకలు మృతి

**గుమ్మలక్ష్మీపురం (నేటి మనదేశమ్) :** మండలంలోని జోగిపురంలో మంగళవారం సాయంత్రం భారీ వర్షంతో పాటు పిడుగులు పడడంతో గిరిజన రైతు జీలకర్ర శాంతికి చెందిన ఆరు మేకలు మృతి చెందాయి. శాల వద్ద కట్టి ఉంచిన మేకలపై పిడుగు చనిపోయినట్లు రైతు తెలిపారు. రెండు పోతులు, రెండు ఆడ మేకలు, రెండు పిల్లలు చనిపోయినట్లు తెలిపారు. వీటి విలువ సుమారు రూ. 50,000 ఉంటుందని చెప్పారు.పట్టణంలో వడగళ్ల వాన పాలకొండ : పట్టణంలోని మంగళవారం మధ్యాహ్నం సుమారు అరగంట పాటు వడగల్లు వాన కురిసింది. ఒక్కసారిగా వాతావరణం చల్లబడ్డంతో ప్రజలు ఆనందించారు. అయితే విద్యుత్తుకు అంతరాయం ఏర్పడింది.శంభాంలో వడగండ్ల వాన సీతంపేట : మండలంలో గత మూడు రోజులుగా సీతంపేట ఏజెన్సీలో ఉదయం ఎండ కాసినప్పటికీ సాయంత్రం వాతావరణం చల్లబడి ఈదురుగాలితో వర్షం కురుస్తుంది.

## అవంతి కళాశాలలో డ్రగ్ అవేర్‌నెస్ పై అవగాహనా కార్యక్రమం




**భీమునిపట్నం ఏప్రిల్ 08 నేటి మనదేశమ్ :** తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల కోసం యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమము బుధవారం నిర్వహించారు. ఈగల్ వింగ్ డిపార్ట్మెంట్ హెడ్ కానిస్టేబుల్, విజయ్ కుమార్ విచ్చేసి ఒత్తిడిని నిర్వహించడం మరియు మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని నివారించడంపై అవగాహన కల్పించారు. ఇంటరాక్టివ్ సెషన్ విద్యార్థులకు మానసిక సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడానికి మరియు సమాచారం ఎంపిక చేయడానికి శక్తినిచ్చింది. "మత్తుపదార్థాల దుర్వినియోగం ఒక నిశ్శబ్ద కిల్లర్, జీవితాలను మరియు సమాజాలను నాశనం చేస్తుంది. డ్రగ్స్ మరియు ఆల్కహాల్ వ్యసనం, ఆరోగ్య సమస్యలు, ఆర్థిక వినాశనం మరియు మరణానికి కూడా దారి తీస్తుంది. మాదకద్రవ్యాలు వినియోగం యొక్క దుష్పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని తెలియజేశారు.

ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి. మురళీకృష్ణ , డైరెక్టర్స్ డా. ఏ. చంద్రశేఖర్, ఎస్. విశ్వ ప్రసాద్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ షరీఫ్, హెచ్ ఒ ఎస్ విభాగాధిపతి పట్నాయక్, గొండు చిన్నయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్లో ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం




**కొత్తవలస, ఏప్రిల్ 08, నేటి మనదేశమ్ ప్రతినిధి :-** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏపీ మోడల్ స్కూల్ లో ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు దరఖాస్తులు మార్చ్ 18 వ తారీకు నుండి స్వీకరిస్తున్నట్లు ఏపీ మోడల్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయిని జి ప్రసన్నలక్ష్మి ఓ ప్రకటనలో తెలిపారు ఈ గడువు ఈనెల 30వ తారీకు వరకు ఉంటుందని దరఖాస్తు చేసుకోదలచిన విద్యార్థులు పిసి క్యాస్ట్ ఇన్కమ్ కుల ధృవీకరణ పత్రం ఆధార్ కార్డు రేషన్ కార్డ్ స్టడీ సర్టిఫికేట్ పదవ తరగతి హాల్ టికెట్ లేదా మార్గమేమో పాస్పోర్ట్ సైజ్ ఫోటో జతపరచాలని ఇతర వివరాలకు నేరుగా ఏపీ మోడల్ స్కూల్ లో తన కార్యాలయంలో గానీ లేదా.ఓఓ.ఎంవ.ఖజూ.స్త్రశీజ.అఅ/ఖజూఎం.ఖజూఎటంం.అఅశ్రీశీ లో సంప్రదించాలని తెలిపారు అలానే ఈనెల 12వ తారీకు ఆదివారం నాడు ఆరవ తరగతి ప్రవేశాల కొరకు పరీక్ష నిర్వహించబడుతుందని ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరూ ఆరోజు ఉదయం 9 గంటలకల్లా పాఠశాలకు చేరుకోవాలని ఉదయం 10 గంటల నుండి పరీక్ష ప్రారంభమవుతుందని ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు పరీక్షా కేంద్రానికి ప్రవేశం ఉండదని ఇది దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు గమనించలని తెలిపారు

## మ్యుటేషన్స్ త్వరగా పూర్తిచేయాలి

### - పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ వేగంగా జరగాలి

### - జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్



**విజయనగరం, ఏప్రిల్ 08 (నేటి మనదేశమ్) :** జిల్లాలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, రీ సర్వే, మ్యుటేషన్స్ వేగంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో రెవిన్యూ అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పట్టాదారు పాసు పుస్తకాలు, రీసర్వే, 22 ఏ భూములు, పి జి ఆర్ ఎస్, రెవిన్యూ క్లినిక్, ఎస్.ఐ.ఆర్, సెన్సస్ తదితర రెవెన్యూ అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం, రీసర్వే వేగవంతం చేయాలని తహసీల్దారులను ఆదేశించారు.. ఒక్క తప్పుకూడా లేకుండా పాసుపుస్తకాలను రూపొందించాలని, రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని స్పష్టం చేశారు. అదేవిధంగా మ్యుటేషన్లను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే రెవిన్యూ రికార్డులు డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ప్రత్యేకంగా గుర్తించిన గ్రామాల్లో పట్టాదారు పాసుబుక్ లలో లోపాలు సరిదిద్ది నూరుశాతం తప్పులు లేని పుస్తకాలు భూయజ మానులకు అందించాలని తెలిపారు. పి జి ఆర్ ఎస్, రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలలో వచ్చిన అర్జీ లను త్వరగా పరిష్కారం చేయాలని, రీ ఓపెన్ అయిన అర్జీ లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అర్జీదారునితో మాట్లాడా లన్నారు. జాయింట్ ఎల్ పి ఎం సమస్యను జూన్ లోగా పరిష్కరించాలని, రికార్డు లు సరి చేయాలని తెలిపారు. రెవిన్యూ పిటిషన్లు కు సంబంధించి తహశీల్దార్లు వ్యక్తిగతంగా హాజరు కావాలని అన్నారు. రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన పిటీషన్లను పెండింగ్లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, వాట్సప్ గవర్నెన్స్ సేవలు పెరగాలని రెవిన్యూ అధికారులకు ఆదేశించారు. ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమానికి సంబంధించి మ్యాపింగ్ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు.

**జిల్లాలో గ్యాస్ కొరత లేదు :** జిల్లాలో ఎల్ పి జి కొరత లేదని జాయింట్ కలెక్టర్ తెలిపారు. మండల నోడల్ అధికారులుగా తహసీల్దార్ లు గ్యాస్ ఏజెన్సీలలో తనిఖీ లు నిర్వహించాలని తెలిపారు. బుకింగ్ సీరియల్ ప్రకారంగా మాత్రమే గ్యాస్ డెలివరీ చేయాలని, అవకతవకలకు పాల్పడే ఏజెన్సీ లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముందుగా బుక్ చేసుకున్న వారికి ముందుగా డెలివరీ ప్రాతిపదికన సిలిండర్లు అందించాలని, ప్రస్తుతం ఏడు రోజుల వ్యవధిలో డెలివరీ జరుగుతున్నదని, అంతకుమించి వెయిటింగ్ ఉన్నవారికి ప్రాధాన్యత ఇచ్చి గ్యాస్ అందించాలని తెలిపారు. పాఠశాలలు సాంఘిక సంక్షేమ, బీసీ వెల్ఫేర్, వసతి గృహాలు మొదలగు వాటికి కొరత లేకుండా చూడాలని ఆదేశించారు.

# ఉసిరి వల్ల ఎన్ని లాభాలో ...



ఉసిరి మంచి పరిష్కారం. ఉసిరి ముక్కల్ని తినడం వల్ల శిరోజాలు రాలడం తగ్గి.. ఆరోగ్యంగా, పొడవుగా పెరుగుతాయి. కుదుళ్లు కూడా దృఢంగా ఉంటాయి.

వాపులకు చెక్ : ఎండిన ఉసిరి ముక్కల్లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో కెమికల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంపై వచ్చే వాపులు, ఒత్తిడిని తగ్గిస్తాయి. అలాగే కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించడంలో సహాయపడుతాయి.

చర్మానికి మేలు : రోజూ రెండు ఎండిన ఉసిరి ముక్కలను తింటే.. చర్మం కాంతివంతంగా ఉంటుంది.

చర్మంపై త్వరగా ముడతలు రావు. మొటిమలు, మచ్చలు తగ్గి యవ్వనంగా కనిపిస్తారు. ఆందోళన, వణుకు, మతిమరుపు, నరాల బలహీనత వంటి అనారోగ్య సమస్యలు సైతం తగ్గుతాయి.

రాబోయే కాలంలో మార్కెట్లో ఉసిరి కాయలు లభ్యమవుతాయి. చాలామంది ఈ ఉసిరితో నిల్వ పచ్చళ్లు చేసుకుంటారు. కొందరైతే గింజలను తీసేసి కాయలను ఎండబెట్టి నిల్వ చేసుకుంటారు. బోలెడు ప్రయోజనాలున్న ఉసిరిని ప్రతి ఒక్కరూ తప్పక వాడాలి. ఎండబెట్టిన ఉసిరికాయ ముక్కలను రోజుకి 1 లేదా 2 తినడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.


**విటమిన్లు-మినరల్స్** : తాజా ఉసిరి కాయలోనే కాదు.. ఎండిన ఉసిరి ముక్కల్లోనూ యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి ఉంటాయి. ఉసిరిలో ఉండే విటమిన్ సి ఎండిన తర్వాత యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది శరీరాన్ని ఫ్రీ ర్యాడికల్స్ నుంచి రక్షిస్తుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులు రావు.

అజీర్తి దూరం చేస్తుంది : ప్రతిరోజూ ఎండిన ఉసిరి తింటే.. అజీర్తి సమస్య తగ్గుతుంది. జీర్ణశక్తి మెరుగుపడుతుంది. జీర్ణవ్యవస్థ పనితీరు కూడా మెరుగ్గా ఉంటుంది.

జుట్టు సమస్య ఉండదు : జుట్టు రాలడం వంటి సమస్యతో బాధపడే వారికి ఎండిన



# తర్బూజా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు



తర్బూజాతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు న్నాయని ఆరోగ్య నిపు ణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

- తర్బూజా వేసవి తాపాన్ని తగ్గించి శరీరాన్ని చల్లబరుస్తుంది. శరీరంలో నీటి శాతం తగ్గకుండా చేస్తుంది.
- మూత్రపిండాలను శుద్ధి చేస్తుంది. రాళ్లు ఏర్పడకుండా సంరక్షిస్తుంది.
- గర్భిణులలో అదనంగా చేరే సోడియంను తొలగించడంలో సాయపడుతుంది.
- తర్బూజాలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇది మంచి పోషకాహారం.
- తర్బూజా జుట్టును దృఢంగా ఉంచి రాలిపోకుండా కాపాడుతుంది.

# ఆరోగ్య చిట్కాలు...



వాజిలైన్ లో రెండు చుక్కల విటమిన్ ఈ నూనె ను కలిపిన మిశ్రమం చివర్ల చిట్లిపోయిన వెంట్రుకలకు, ముఖం మీద నల్లటి మచ్చలకు మంచి ముందుగా పనిచేస్తుంది.

- రాగి పాత్రలలో నీటిని కానీ, ఆహారాన్ని కానీ తీసుకోవటం వల్ల కంటి చూపు మెరుగవుతుంది. ఇంకా, ఏజింగ్ లక్షణాలను కూడా దూరం చేస్తుంది.
- నానబెట్టిన వాల్ నట్స్ ను ప్రతి రోజు ఉదయం పూట తీసుకుంటే శరీరబరువు అదుపులో ఉంటుంది, జుట్టు బాగా పెరుగుతుంది, ఇంకా జ్ఞాపక శక్తి మెరుగవుతుంది.

# నల్ల వెల్లుల్లితో
## ఎన్నో ఆరోగ్యప్రయోజనాలు



పచ్చి వెల్లుల్లితో పోలిస్తే నల్ల వెల్లుల్లి ఆరోగ్యానికి మరింత మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వెల్లుల్లి గడ్డలను నిప్పుల్లో కాల్చి నల్ల వెల్లుల్లిని తయారు చేసుకోవచ్చు. ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్‌లోనూ చేసుకోవచ్చు. వెల్లుల్లి గడ్డలను ఒక ప్లాస్టిక్ కవర్‌లో చుట్టి, రైస్ కుక్కర్‌లో పెట్టి వార్మ్‌లో ఉంచితే చాలు. ఎంత ఉడికితే అంత మంచిది. ఎంత ముదురురంగులోకి వస్తే అంత బలం. మామూలు వెల్లుల్లిలాగే రోజుకు నాలుగైదు రెబ్బలు తినవచ్చు. వీటిలోని పోషక విలువలు అనేక రుగ్మతలను నివారిస్తాయి. నల్ల వెల్లుల్లి గుండె సంబంధ రుగ్మతలు రాకుండా చేస్తుంది. గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. నల్ల వెల్లుల్లి రక్త ప్రసరణను క్రమబద్ధీకరిస్తుంది. అధిక రక్తపోటును నివారిస్తుంది. నల్ల వెల్లుల్లి రోగ నిరోధక శక్తిని పెంచడంలోనూ వెల్లుల్లి తోడ్పడుతుంది. పచ్చి వెల్లుల్లి కంటే ఇందులోనే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ క్యాన్సర్ ఎలిమెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఫ్రీ రాడికల్స్‌తో పోరాడేందుకు అవసరమైన రోగ నిరోధక శక్తిని నల్ల వెల్లుల్లి ఇస్తుంది.

# ఆంధ్ర స్టైల్ "మామిడికాయ పప్పు" తయారీ విధానం



మామిడి సీజన్ కాబట్టి, మామిడి పండ్లు సరసమైన ధరలకు ప్రతిచోటా లభిస్తాయి. మామిడితో లభించే అనేక వంటకాలను మీరు తయారు చేసి రుచి చూడవచ్చు. అది కూడా మామిడితో ఆంధ్ర రెసిపీని గొప్ప రుచిగా ఉంటుంది. అది ఆకుపచ్చ మామిడి తొక్క. ఈ మామిడికాయతో తయారుచేసే వంటతో భోజనంలో చిటికెడు వేసి తింటే ఆ రుచే వేరబ్బ.. చాలా సూపర్ గా ఉంటుంది. ఇది పిల్లల నుండి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ ఇష్టపడతారు. ఆంధ్ర పచ్చి మామిడి కాయతో పప్పు ఎలా తయారు చేయాలో తెలుసు కోవాలనుకుంటున్నారా? క్రింద ఆంధ్ర గ్రీన్ మ్యాంగో రెసిపి తయారీ విధానం ఉంది చదివి తెలుసుకోండి.



**కావాల్సినవి... : - గ్రీన్ మ్యాంగో(పచ్చి మామిడికాయ - 2 (పొడవాటి గీతలు) - కంది పప్పు - 1 కప్పు - పసుపు పొడి - 1/2 టేబుల్ స్పూన్ - పచ్చిమిర్చి - 5-10 - టమోటోలు - 2(చిన్న ముక్కలుగా కట్ చేసినవి) - ఉప్పు - రుచికి - మామిడికాయపప్పు వండడానికి ... - మామిడి - 1 (పై తొక్క తీసి కావాల్సిన సైజులో ముక్కలుగా కట్ చేసుకోవాలి) - పసుపు పొడి - 1/4 స్పూన్ - మిరప పొడి - 1 టేబుల్ స్పూన్ - నీరు - 1/2 కప్పు - ఉప్పు - రుచికి పోపుకు ...- నెయ్యి - 1 టేబుల్ స్పూన్ - ఆవాలు - 1/2 స్పూన్ - వెల్లుల్లి - 2 లవంగాలు - ఎండు మిరప - 2 - కరివేపాకు - కొద్దిగా - ఉల్లిపాయ-1 (సన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి) - కొత్తిమీర - కొద్దిగారెసిపీ**

**తయారుచేయు విధానం: -** మొదట పైన ఇచ్చిన వస్తువులను సిద్ధం చేయండి. - తరువాత పప్పును కడిగి కుక్కర్‌లో వేసి, 2 కప్పుల నీరు, ఉప్పు, పసుపు పొడి, పచ్చిమిర్చి వేసి స్టౌ మీద పెట్టి, కుక్కర్‌ను మూత పెట్టి, 2 విజిల్స్ వచ్చే వరకు ఉంచి తర్వాత స్టౌ ఆఫ్ చేసి చల్లబరచాలి. కుక్కర్లో ఆవిరి పోయి నప్పుడు, కుక్కర్ తెరవండి. - తరువాత ప్పును ఒక ఫోర్క్ లేదా చెంచాతో మాష్ చేసి పక్కన ఉంచండి. తర్వాత మామిడి ఉడికించాలి, మామిడి ముక్కలను కుక్కర్‌లో ఉంచండి, అలాగే కొద్దిగా ఉప్పు, పసుపు పొడి, కారం, 1/2 టీస్పూన్, టమోటో ముక్కలు వేసి కప్పు నీరు పోసి స్టౌ మీద పెట్టి, కుక్కర్ మూత పెట్టి, 1 విజిల్ వచ్చే వరకు అలాగే ఉంచండి . తర్వాత ఆవిరి పోయినప్పుడు మీరు కుక్కర్ తెరవాలి. - తరువాత స్టౌ మీద వేయించడానికి పాన్ పెట్టి అందులో నెయ్యి పోసి వేడిగా ఉన్నప్పుడు ఆవాలు, కరివేపాకు వేసి వేగ నివ్వాలి.- తరువాత ఎండుమిర్చి, ఉల్లి, వెల్లుల్లి ముక్కలు వేసి తేలికగా బ్రౌన్ అయ్యే వరకు వేయించాలి.

- తరువాత ముందుగా ఉడికించి పెట్టుకున్న మామిడికాయ, పప్పు వేసి, అవసరమైన మొత్తంలో నీరు పోసి, రుచికి సరిపడా ఉప్పు వేసి,

3-4 నిమిషాలు బాగా ఉడకబెట్టి, కొత్తిమీర చల్లాలి. అంతే రుచికరమైన ఆంధ్ర పచ్చి మామిడి కాయ పప్పు సిద్ధం.

# లిచీతో ఆరోగ్యం



ఇప్పుడు మార్కెట్లో ఎక్కడ చూసినా లిచీ పండ్లు కనిపిస్తున్నాయి. చూడటానికి ఆకర్షణీయంగా ఉన్న ఈ పండ్లు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగు తాయి. ముఖ్యంగా ఈ సీజన్లో వచ్చే వ్యాధుల నుంచి బయటపడేందుకు సహాయపడతాయి.

- రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. చర్మ రక్షణకు దోహదపడతాయి. ఈ పండ్లతో జ్యూస్‌లు, జెల్లీలు, శీతల పానీయాలను కూడా తయారు చేసుకోవచ్చు.
- లిచీ పండ్లలో విటమిన్ సి, విటమిన్ డి, మెగ్నిషియం, రైబో ఫ్లేవిన్, కాపర్ వంటి పోషకాలు ఉంటాయి.
- వీటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. బరువు తగ్గాలని అనుకొనేవారికి ఇవి చాలా మంచివి.
- ఈ పండ్లలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది.
- చర్మ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది.
- వృద్ధాప్య చాయలు రాకుండా అడ్డుకుంటుంది..
- పోటాషియం అధికంగా ఉండటం వల్ల జీర్ణ సమస్యలు తగ్గుతాయి. మలబద్ధకం తగ్గుతుంది. జీర్ణశక్తి పెరుగుతుంది.



# పుదీనాతో పుట్టెడు ఉపయోగాలు



పుదీనాని సువాసన కోసమే కాక, ఆరోగ్యపరంగా కూడా ఉపయోగిస్తారు. ఇది చర్మ, కేశ సంబంధిత సమస్య లను కూడా పరిష్కరిస్తుంది. ఈ ఆకులను మాయిశ్చరైజర్లు, క్లెన్సర్లు, లిప్‌బామ్, షాంపు, కండిషనర్ల తయారీలో వాడ తారు. పుదీనాలో అనాల్జేసిక్, [illegible] యాంటీ ఆక్సిడెంట్ గుణాలు మెండుగా ఉంటాయి.

**బ్లాక్ హెడ్స్** : పుదీనా బ్లాక్‌హెడ్స్‌ను శుభ్రంగా తొలగిస్తుంది. కొన్ని ఆకులకు చిటికెడు పసుపు కలిపి ముద్ద చేయాలి. దీనిని ముఖానికి రాసుకొని, చేతి వేళ్లతో కాసేపు మృదువుగా మర్దన చేయాలి.

తర్వాత శుభ్రమైన నీటితో కడిగేయాలి. వారానికి రెండుసార్లు ఇలా చేస్తూ వుంటే బ్లాక్‌హెడ్స్ తగ్గి ముఖం కాంతివంతంగా కనిపిస్తుంది.

**మొటిమలు, మచ్చలు** : పుదీనా ఆకుల్లోని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు మొటిమలను కలిగించే కణాలను తొలగిస్తాయి. చర్మంపై నల్లని మచ్చలు, ఇతర మరకలను తగ్గిస్తాయి. కొన్ని పుదీనా ఆకులను నలిపి మొటిమలపై రాయాలి. క్రమం తప్పకుండా ఇలా చేస్తే కొద్దిరోజుల్లో మొటిమలు, మచ్చలు పూర్తిగా తొలగిపోతాయి.

**మేనిఛాయ** : ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు, ఇతర గుణాల వల్ల మృతకణాలు తొలగిపోతాయి. ఇవి బాక్టీరియాను చంపి చర్మాన్ని మృదువుగా, ఆరోగ్యవంతంగా చేస్తాయి. కొన్ని పుదీనా ఆకులకు చిటికెడు పసుపు, కొన్ని చుక్కలు రోజ్ వాటర్ కలిపి ముద్ద చేయాలి. దీనిని ముఖం, మెడకు [illegible] కడిగేయాలి.

**ముడతలు** : పుదీనా ముఖంపై నుండి ఫ్రీరాడి కల్స్‌ను తొలగిస్తుంది. వయసు రీత్యా వచ్చే ముడతల నుంచి సంరక్షిస్తుంది. పుదీనా ఆకులను నీళ్లలో మరిగించి, చల్లార్చాలి. ఈ నీటిని ముఖానికి రాసుకోవాలి.

**దురద** : కాలిన గాయాలు, ఎలర్జీలకు ఇది మంచి నివారణ. పుదీనా ఎలర్జీ కలిగించే బాక్టీరియాను చంపుతుంది. ఆకులను మెత్తగా నూరి ప్రభావిత ప్రాంతంపై రాసుకోవడం ఈ సమస్యకు అత్యుత్తమ పరిష్కారం.

**జుట్టు రాలడం** : యాంటీఆక్సిడెంట్ గుణాలు మెండుగా ఉండే పుదీనా ఆకులు జుట్టు రాలడాన్ని అరికట్టడమే కాకుండా, ఎదుగుదలకు తోడ్పడతాయి. పుదీనా ఆకులను మరిగించిన నీటిని జుట్టు, మాడుకు బాగా మర్దన చేసుకోవాలి. పది నిమిషాల తరువాత మామూలు నీటితో కడిగేయాలి. ఇలా చేయడం వల్ల మాడుపై ఇన్ఫెక్షన్లూ తగ్గుతాయి. ఇది జుట్టుకు మంచి కండిషనర్‌లా పనిచేస్తుంది. వారానికి రెండుసార్లు ఇలా చేస్తే మంచి ఫలితం కనిపిస్తుంది.

# పెరుగుతో హుషారు



పెరుగు పేగులకే కాదు.. మూడ్‌కూ మంచిదే. దీనిలోని ల్యాక్టోబాసిలస్ బ్యాక్టీరియా శరీరం ఒత్తిడిని ఎదుర్కోవటానికి.. కుంగుబాటు, ఆందోళన నివారణకు తోడ్పడుతున్నట్టు యూనివర్సిటీ ఆఫ్ వర్జీనియా స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధకులు గుర్తించారు. ఈ బ్యాక్టీరియా ఎలుకల్లో కుంగుబాటును వెనక్కి మళ్లిస్తున్నట్టు ఇంతకుముందు బయటపడింది. అయితే దీనికి కారణమేంటన్నది తెలియరాలేదు. ఈ నేపథ్యంలో తాజా అధ్యయనాన్ని చేపట్టారు. రోగనిరోధక వ్యవస్థలో మధ్యవర్తిగా పనిచేసే ఇంటర్‌ఫెరాన్ గామా మోతాదులను ల్యాక్టోబాసిలస్ పర్య వేక్షిస్తున్నట్టు గుర్తించారు. ఇలా ఒత్తిడికి శరీరం స్పందించటాన్ని నియంత్రిస్తున్నట్టు.. కుంగుబాటు తగ్గటానికి తోడ్పడుతున్నట్టు కనుగొన్నారు. దీంతో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేసే ప్రొబయాటిక్స్ తయారీకి కొత్త సాధనాలు దొరికి నట్టయ్యిందని భావి స్తున్నారు. మానసిక సమస్యలకు కొత్త చికిత్సల రూప కల్పనకిది దారితీయగలదని ఆశిస్తున్నారు.

# కాఫీ పొడితో తెల్లజుట్టు నల్లగా..



ఒక కప్పు వేడి కాఫీ తాగితే రోజంతా ఫ్రెష్‌గా ఉంటుంది. దాని సువాసన ఎంతటివారినైనా తనవైపుకు ఆకర్షింప చేస్తుంది. అదే కాఫీ జుట్టుకు ఎంతో ఉపయోగకారి అని మీకు తెలుసా? చెంచాడు కాఫీ పొడితో తెల్లజుట్టును నల్లగా చేయగలదంటే ఆశ్చర్యంగా ఉంది కదా.. ఇంకా జుట్టు ఆరోగ్యానికి కాఫీ ఎంతలా ఉపయోగపడుతుందో తెలుసుకుందాం..

కాఫీలో పొటాషియం, మెగ్నీషియం, యాంటీ-ఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. అదే కాఫీ జుట్టుకి, చర్మానికి కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలుసుకున్నారు. అవును జుట్టు పెరుగుదలకు కాఫీ సహాయపడుతుంది. శరీరానికి, అలాగే జుట్టుకు ప్రయోజనకరంగా భావించే కాఫీలో చాలా ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. కాఫీలోని యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి జుట్టును రక్షిస్తాయి. దీనితో పాటు, కాఫీలోని కెఫిన్ జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. జుట్టు పొడవుగా, నల్లగా, ఒత్తుగా చేయడానికి కాఫీని అనేక రకాలుగా ఉపయోగించవచ్చు. కొన్నింటిలో ఈ కాఫీపొడిని మిక్స్ చేసి ఉపయోగించే చిట్కాలు ఏమిటో తెలుసుకుందాం.

**కొబ్బరినూనెతో..** : జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి కాఫీ, కొబ్బరినూనెను ఉపయోగించవచ్చు. కొబ్బరినూనెలో ఒక చెంచా కాఫీ పొడి వేసి బాగా కలపాలి. దీన్ని పూర్తిగా జుట్టుకు పట్టించాలి. కాసేపు మసాజ్ చేసి 30 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తర్వాత షాంపూ ఉపయోగించి జుట్టును శుభ్రం చేసుకోవాలి. ఉత్తమ ఫలితాల కోసం వారానికి రెండుసార్లు ఈ హెయిర్ మాస్క్‌ని ఉపయోగించండి. కొబ్బరినూనెలో ప్రోటీన్, విటమిన్ ఇ, యాంటీ-ఆక్సిడెం, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ పుష్కలంగా ఉన్నాయి. ఇది జుట్టును బలోపేతం చేయడంలో సహాయపడుతుంది.

**కలబందతో..** : కాఫీ, కలబంద కూడా జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో సహాయపడతాయి. ఒక గిన్నెలో రెండు చెంచాల అలోవెరా జెల్, చెంచా కాఫీ పొడి వేసి బాగా కలపాలి. ఇప్పుడు ఈ పేస్ట్‌ను స్కాల్ప్, హెయిర్‌కి అప్లై చేసి కాసేపు మసాజ్ చేయండి. అరగంట తర్వాత తేలికపాటి షాంపూతో జుట్టును కడగాలి. ఉత్తమ ఫలితాల కోసం వారానికి ఒకసారి ఈ హెయిర్ మాస్క్‌ని ఉపయోగించండి.

**పెరుగుతో..** : పెరుగు జుట్టుకు సహజమైన కండిషనర్‌గా పని చేస్తుంది. ఇది జుట్టును సిల్కీగా మార్చడంలో సహాయపడుతుంది.

# సోషలిస్టు క్యూబాకు అండగా నిలుద్దాం...

## పలు చోట్ల సంఘీభావ నిధి సేకరణ



**భీమునిపట్నం ఏప్రిల్ 08 నేటి మనదేశమ్ :** సోషలిస్టు క్యూబా దేశాన్ని మానవతా దృక్పథం తో ఆదుకోవాలని , అక్కడి ప్రజలకు ఆర్థికంగా సహకరించాలని సి పి ఎం భీమిలి జోన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి, ఎస్ అప్పల నాయుడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఆ దేశం పై అమెరికా ఆశీక్షలు, నిర్బంధాలను ఎత్తువేయాలని డిమాండ్ చేశారు. పార్టీ పిలువు మేరకు బుధ వారం భీమిలి లో క్యూబా సంఘీభావ నిధి సేకరించారు. స్థానిక ఆర్డీఓ, తహశీల్దార్ కార్యాలయాలు, సాధారణ ప్రజలు, వివిధ స్థాయిల అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, అమెరికాకు 90మైళ్ళ దూరంలో ఉన్న సోషలిస్టు దేశమైన క్యూబా ను అమెరికా సామ్రాజ్య వాదం 60 ఏళ్ల నుంచి నిర్బంధాలకు గురి చేస్తుందన్నారు. ప్రాణాలైనా వదులుకుంటాం గానీ సోషలిజాన్ని వదల బోమని క్యూబా ప్రజలు పోరాడుతున్నారని తెలిపారు మా నెక్ట్ టార్గెట్ క్యూబా దేశమని త్వరలో ఆ దేశం పై యుద్ధం చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడం అమెరికా దురహంకారానికి నిదర్శనమన్నారు. కోవిడ్ సమయంలో ప్రపంచం లోని అనేక దేశాలకు క్యూబా డాక్టర్లు వైద్య సేవలు అందించారని తెలిపారు. క్యూబా పై నేడు అమెరికా అనేక ఆంక్షలు విధిస్తోందన్నారు. ఆ దేశానికి సహకారం అందిస్తున్న దేశాలపై దాడి చేస్తోందన్నారు. క్యూబా లో పసి పిల్లలకు పాల పిండి, మందులు అందకుండా అడ్డుపడుతోందన్నారు. ఆ దేశానికి అవసరమైన విద్యుత్తు, బ్యాటరీలు, జనరేటర్లను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసు కోకుండా ఆంక్షలు విధిస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలో క్యూబా ప్రజలు ఒంటరిగా లేరు, అక్కడి ప్రజలకు మేమంతా అండగా ఉన్నామని తెలియజెప్పడానికి మద్దతు కూడగ డుతున్నామని అన్నారు అమెరికా పెత్తనాన్ని సహించబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గుజ్జు నరసింగరావు పాల్గొన్నారు.

# ప్రశ్నించే మీడియా సంస్థలపై దాడులా....?

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



**భీమునిపట్నం ఏప్రిల్ 08 నేటి మనదేశమ్ :** రాష్ట్ర ప్రజలను, ప్రశ్నిస్తున్న మీడియా సంస్థలను హైదరాబాద్ లో ఉన్న ఏబిఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసిపీ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు కలసి వెళ్లి దాడులు చేయడం మీడియా సంస్థలకు ఉండే హక్కులను కాలరాయడమేనని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఉండే ప్రజలను ఎంత భయ భ్రాంతులకు గురి చేసారో చెప్పడానికి నిదర్శనమే మీకు వచ్చిన 11 అసెంబ్లీ సీట్లు అని అన్నారు. అధికారం పోయినా ఇంకా మీలో బుద్ధి రాలేదని, అహం పోలేదని, అన్నారు. అమరావతికి చట్టభద్దత కల్పిస్తూ పార్ల మెంట్ మరియు రాజ్యసభలో ఆమో దం పొందడం, రాష్ట్రపతి కూడా ఆమోదముద్ర వేయడంతో వైసిపీ నాయకుల పిచ్చి పరాకాష్టకు చేరిందని అన్నారు. అమరావతికి రాజముద్ర పడు తుంటే తలాతోకాలేని పేర్లు తెరమీదకు తెచ్చి సోషల్ మీడియా వేదికగా అభాసు పాలైన వైసిపీ ఇకనైనా మారాలని అన్నారు. గత వారం రోజులుగా ఆంధ్రజ్యోతి మీడియా వేదికగా చర్చిస్తున్న అమరావతి రాజదాని వార్తల నుండి ప్రజల మైండ్ ను దారిమళ్ళించడానికే మీడియాపై దాడులు చేసే కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి దాడులు, మానుకోవాలని అన్నారు. కూటమి పాలనలో రాష్ట్ర ప్రజల మనోభావాలు దెబ్బతినే కుట్రలు, కుతంత్రాలకు తావు లేదని అన్నారు. రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని, రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు.

# 10వ తరగతి స్పాట్ వాల్యుయేషన్‌ను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్



**నంద్యాల, ఏప్రిల్ 08 నేటి మనదేశమ్ :** శివారు ప్రాంతంలోని ఎస్‌డీఆర్ స్కూల్‌లో నిర్వహిస్తున్న 10వ తరగతి పరీక్షల స్పాట్ వాల్యుయేషన్ ప్రక్రియను బుధవారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వాల్యుయేషన్ కేంద్రంలో జరుగుతున్న పనితీరును పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. వివిధ జిల్లాల నుండి మొత్తం 1,86,489 మంది విద్యార్థుల సమాధాన పత్రాలు నంద్యాల జిల్లా కేంద్రానికి చేరుకున్నాయని డీఈఓ జనార్దన్ రెడ్డి కలెక్టర్‌కు నివేదించారు. ఈ నెల 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు స్పాట్ వాల్యుయేషన్ ప్రక్రియ కొనసాగ నుందన్నారు. ఈ వాల్యుయేషన్ కార్యక్రమంలో 76 మంది చీఫ్ ఎగ్జామినర్లు, 440 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు, 220 మంది స్పెషల్ అసిస్టెంట్లు పాల్గొంటూ, మొత్తం 14 గదుల్లో సమాధాన పత్రాల మూల్యాంకనం జరుగుతోందని డీఈఓ వివరించారు. సమాధాన పత్రాల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మాత్రమే కాకుండా స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాల వద్ద కూడా తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, కేంద్రాల్లో త్రాగునీరు, లైటింగ్ తదితర మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉన్నాయా లేదా అన్న విషయాలను జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ)ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన సమాధాన పత్రాల మూల్యాంకనంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా, కొట్టివేతలు లేకుండా అత్యంత జాగ్రత్తగా మార్కులు కేటాయించాలని ఎగ్జామినర్లకు కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఎస్‌సి, ఎస్‌టిలకు ఉచిత సౌరవిద్యుత్

**- ఏపీఇపిడిసిఎల్ సిఎండి పృథ్వీతేజ్, ఎమ్మెల్యే నాగమాధవి - డెంకాడలో సోలార్ ప్లాంట్లు ప్రారంభం**



**డెంకాడ, ఏప్రిల్ 08 నేటి మనదేశమ్ :** ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకం కింద డెంకాడ మండలంలోని ఎస్‌సి కాలనీలో రెండు 2 కిలోవాట్ల సామర్థ్యం గల సౌర విద్యుత్ ప్లాంట్లను ఎపిఇపిడిసిఎల్ చైర్మన్ ,మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్, ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మంగళవారం ప్రారంభించారు. ఈ ప్లాంట్లను లబ్ధిదారులు సిహెచ్. రాంబాబు, శ్రీ సిహెచ్. లక్ష్మణ గార్ల ఇళ్ల వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఎమ్‌డి పృథ్వీతేజ్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన ద్వారా దేశవ్యాప్తంగా కోటి ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడం ద్వారా పర్యావరణహిత విద్యుత్ ఉత్పత్తి చేయడమే కాకుండా వినియోగదారులకు విద్యుత్ బిల్లుల్లో గణనీయమైన ఆదా కలుగుతుందని తెలిపారు. ఈ పథకం అమలుకు కేంద్ర ప్రభుత్వం రూ.75,021 కోట్ల సబ్సిడీని కేటాయించినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని విస్తృతంగా అమలు చేస్తూ, ఎస్‌సి, ఎస్‌టి వినియోగదారుల కోసం యుటిలిటీ లెడ్ అగ్రిగేషన్ విధానంలో 2 కిలోవాట్ల సౌర రూఫ్‌టాప్ ప్లాంట్లను ఉచితంగా ఏర్పాటు చేస్తోందన్నారు. జిల్లాలో మొత్తం 50,946 ఎస్సీ, ఎస్టీ గృహ వినియోగదారులలో మొదటి విడతగా 15,018 మందికి రూ.170.48 కోట్ల వ్యయంతో 30.04 మెగావాట్ల సౌర రూఫ్‌టాప్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం జగ్జీవన్ జ్యోతి యోజన ద్వారా ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు ప్రతి నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 5089 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు ఉండగా, మొదటి విడతగా 1443 మందికి 2.866 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు రూ.16.29 కోట్ల రాయితీ అందిస్తున్నట్లు చెప్పారు. తీరప్రాంత గ్రామాల వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు. డెంకాడ గ్రామంలో 21 సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకోవడానికి ఎస్‌సి, ఎస్‌టి కుటుంబాలు ముందుకు వచ్చాయన్నారు. మండలంలో 246 కుటుంబాలు ఈ ఉచిత సోలార్‌కు ముందుకు వచ్చాయని వీటిలో 128 కుటుంబాలకు సోలార్ ప్యానల్ బిగించామని చెప్పారు. కార్యక్రమంలో విద్యుత్తుశాఖ ఎస్‌ఇ ఎం.లక్ష్మణరావు, రూరల్ ఎస్‌ఇ ఆపరేషన్ జి.సురేష్ బాబు, డిఇ ఆపరేషన్ భోగాపురం సిహెచ్ మాధవ నాయుడు, ఎఇ అప్పలస్వామినాయుడు, ఎంపిపి బంటుపల్లి వెంకట వాసుదేవరావు, మాజీ ఎంపిపి కంది చంద్రశేఖరరావు, మాజీ జెడ్పిటిసి కందిసూర్యనారాయణ, టిడిపి నాయకులు పాణిరాజు, జనసేన రీజనల్ కోఆర్డినేటర్ తుమ్మిలక్ష్మీ రాజ్, మండల జనసేన కోఆర్డినేటర్ పైలశంకర్, జనసేన నాయకుడు సిరి అప్పారావు విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# చోడవరంలో సోలార్ విద్యుత్ ప్రారంభించిన కలెక్టర్



**రామచంద్రపురం, ఏప్రిల్ 08 నేటి మనదేశమ్ :** మండలం లోని చోడవరం గ్రామంలో ఏర్పాటుచేసిన సోలార్ విద్యుత్‌ను కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ బుధవారం ప్రారంభించారు. గ్రామంలోని కాండ్రకోట మంగయ్యమ్మ, బూర కుమారిల గృహాలపై ఏర్పాటుచేసిన పిఎం సూర్యఘర్ సోలార్ పలకలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెను కబడిన తరగతుల ఎస్‌సి, ఎస్‌టిలకు ఉచిత విద్యుత్తును అందించేందుకు, అదనంగా ఉత్పత్తి అయిన విద్యుత్తును గ్రిడ్‌కు విక్ర యించడం ద్వారా కొంత ఆదాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2 కిలోవాట్ల సోలార్ సిస్టమ్‌పై భారీ రాయితీ రూ.1లక్షా65 వేల వరకు లభి స్తుందన్నారు. ఎస్‌సిలకు, ఎస్‌టిలకు ఈ మొత్తాన్ని ప్రభు త్వమే చెల్లిస్తుందన్నారు. సొంత ఇల్లు ఉండి, పైకప్పు పై సోలార్ ప్యానెల్స్ అమర్చడానికి అనువుగా ఉండాలన్నారు. దరఖాస్తు దారుడి పేరు మీద చెల్లుబాటు అయ్యే విద్యుత్ కనెక్షన్, ఆధార్ కార్డు. కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు ఉండాలన్నారు. దరఖాస్తు చేసిన ఇల్లు సోలార్ ఏర్పాటుకు అను కూలంగా ఉందో లేదో తనిఖీ చేసి అనుమతి ఇస్తారన్నారు. ప్రభుత్వం గుర్తించిన రిజిస్టర్డ్ వెండర్ల ద్వారా మాత్రమే ప్యానెల్స్ అమరుస్తారన్నారు. ఇన్స్టాలేషన్ పూర్తయ్యాక, డిస్కం నెట్ మీటర్ అమర్చు తారని అన్నారు. 2 కిలోవాట్ల సిస్టమ్ ద్వారా నెలకు 240 నుంచి 300 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని అన్నారు. ఇది ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబాల అవసరాలకు సరిపోతుందన్నారు. రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేసినందుకు నెలకు రూ.200 అద్దెగా ప్రభుత్వం చెల్లిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పర్యవేక్షక ఇంజినీర్ బి.రాజేశ్వరి, డివిజనల్ ఆపరేషన్ ఇంజినీర్ మల్లిక, ఎడి ఇ శ్రీనివాసరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గ్యాస్ సమస్యను పరిష్కరించి చిన్నవ్యాపారులను ఆదుకోవాలి : సిపిఎం




**విజయనగరం, ఏప్రిల్ 08 నేటి మనదేశమ్ :** గ్యాస్‌ను అందుబాటులోకి తెచ్చి చిరు వ్యాపారులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు. బుధవారం రామకృష్ణ నగర్ లో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఇరాన్ పై ఇజ్రాయిల్ ద్వారా అమెరికా చేస్తున్న యుద్ధంతో నేడు దేశావ్యాప్తంగా గ్యాస్ సమస్య వచ్చిందని, దీంతో చిరు వ్యాపారులు, బిర్యాని,నూడిల్స్, టిఫిన్స్ అమ్ముకొని జీవనం సాగించే చిరు వ్యాపారులు గ్యాస్ లేక వ్యాపారం వదిలేసి రోడ్డున పడ్డారన్నారు. వారిని ఆదుకోవాలని, గ్యాస్ సమస్య తక్షణమే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇస్తామన్నా ఉచిత గ్యాస్ సిలెండర్లు సప్లై చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర్ కమిటీ నాయకులు శాశీతమూర్తి, జగదాంబ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖలో దీర్ఘకాలిక సమస్యలపై నిరసన




**కడియం (తూర్పు గోదావరి) ఏప్రిల్ 08 నేటి మనదేశమ్ :** వైద్య ఆరోగ్య శాఖలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, ఏప్రిల్ 8 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు దశల వారి నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ పిలుపు ఇచ్చింది. పిలుపులో భాగంగా బుధవారం కడియం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు నిరసన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా చైర్మన్ పి. రవి కుమార్ పాల్గొన్నారు. రాష్ట్ర నాయకత్వ ఆదేశాల మేరకు, ప్రధానంగా 29 డిమాండ్ ల పరిష్కారం కొరకు ఈ కార్యక్రమాలు చేపట్టామని రవికుమార్ తెలిపారు. ఇందులో ముఖ్యంగా 12 వ పిఆర్సి నియమించి 36% ఐఆర్ ప్రకటించాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం ప్రవేశపెట్టాలని, పెండింగ్ డిఏలు పెండింగ్ సరెండర్ లీవ్ నగదు చెల్లించాలని, కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, నగదు రహిత హెల్త్ కార్డ్స్ ద్వారా వైద్యం అందించాలని కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్, పారామెడికల్, సపోర్టింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖరీఫ్ కు విత్తన ప్రణాళిక సిద్ధం

**- జిల్లాకు 56,423 క్వింటాళ్ల వేరుశనగ కేటాయింపు**

**- నాణ్యమైన విత్తనం సిద్ధం చేసి సరఫరా కు చర్యలు తీసుకోవాలని ఏపీ సీడ్స్ అధికారులకు ఆదేశం**

**। జిల్లా వ్యవసాయ అధికారి ఎం.రవి**



**అనంతపురం, ఏప్రిల్ 08 నేటి మనదేశమ్ :** ఖరీఫ్ 2026 కు అవసరమైన సబ్సిడీ విత్తనాన్ని సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకు అనుగుణంగా జిల్లా వ్యవసాయ అధికారి ఎం. రవి ఏపీ సీడ్స్ అధికారులు, సరఫరాదారులతో బుధవారం స్థానిక జెడిఎ కార్యాలయంలో ఖరీఫ్ 2026 విత్తన ప్రణాళిక, సరఫరా పై జిల్లా వ్యవసాయ అధికారి అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఎం. రవి మాట్లాడుతూ.. జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్-2026 కు 56 వేల 423 క్వింటాళ్ల వేరుశనగ, 60 క్వింటాళ్ల పెసలు, 759 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలు, 60 క్వింటాళ్ల కొర్రలు ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. ఏపీ సీడ్స్ అధికారులు, విత్తన సరఫరా దారులు ఖరీఫ్ -2026 నిబంధనలుకు అనుగుణంగా ఖరీఫ్ సాగుకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు సిద్ధం చేసి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఏపీ సీడ్స్ అధికారులును, సర ఫరా దారులను జిల్లా వ్యవసాయ అధికారి ఎం. రవి ఆదేశిం చారు. ఈ సమావేశం నందు జిల్లా ఏపీ సీడ్స్ మేనేజర్ శ్రీనివాసులు, సాంకేతిక వ్యవసాయ అధికారి రాకేష్ నాయక్, విత్తన సరఫరాదారులు పాల్గొన్నారు.

# ఆశలను తుంచేసిన అకాల వర్షం



**రాజాం, ఏప్రిల్ 08 నేటి మనదేశమ్ :** గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు రైతుల ఆశలను తుంచేస్తున్నాయి. మామిడి, మొక్కజొన్న, వరి పంట చేతికొస్తున్న తరుణంలో కురుస్తున్న వర్షాలు, వీస్తున్న గాలులు రైతులను నష్టాల పాల్జేస్తున్నాయి. రెండు రోజులుగా ఈదురుగాలులు, కురిసిన వడగండ్ల వర్షాలకు పలు చోట్ల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. రాజాం మండలం యం జోగివలస, గారా చీపురుపల్లి, జెండాల దిబ్బలో గాలివాన బీభత్సం సృష్టించింది. బలమైన గాలులకు పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి. చేతికొచ్చిన మామిడి పంట నేలరాలడంతో రైతులు కన్నీరు మున్నీర వుతున్నారు. ఈదురుగాలుల ధాటికి మామిడికాయలు రాలిపోయాయి. మొక్కజొన్న పంట పూర్తిగా నేలకొరిగింది. సుమారు 20 నుండి 30 ఎకరాల వరకు పంట నష్టపోయామని రైతులు తెలుపుతున్నారు. అసలే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావడంతో ఆందోళనలో ఉన్న రైతులు ఈ అకాల వర్షాల కారణంగా మరింత ఒత్తిడికి గురవుతున్నారు. పంట నష్టంపై పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి పంట నష్ట పరిహారాన్ని అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.




# సీతారామంలో చేసిన అన్యాయానికి బదులు





బాలీవుడ్ భామ మృణాల్ ఠాకూర్ తన కెరీర్లో ఎన్ని సినిమాలైనా చేయనీ.. సీతారామం చిత్రంలో ఆమె పోషించిన సీతామాలక్ష్మి పాత్ర మాత్రం చాలా చాలా స్పెషల్. అదొక కల్పిత పాత్ర అయినా.. ఆమె సినిమాలో మాత్రమే సీతామాలక్ష్మి అయినా.. నిజంగా అలాంటి ఓ అమ్మాయి ఉన్నట్లు, రామ్ దూరం కావడంతో ఆమెకు తీవ్ర అన్యాయం జరిగినట్లు ఫీలైపోతుంటారు జనం.లె జెండరీ డైరెక్టర్ రాఘవేంద్రరావు సైతం.. ఒక సందర్భంలో రామ్, సీత దూరం కావడం గురించి బాధ పడుతూ, ఈ సినిమాకు సీక్వెల్ తీసి ఇద్దరినీ కలిపేయండని ఈ చిత్ర బృందాన్ని కోరడం గమనార్హం. తాజాగా సీతారామంలో ఆర్మీ మేజర్ విష్ణు శర్మగా కీలక పాత్ర చేసిన సుమంత్.. ఆ సినిమాలో సీతామాలక్ష్మికి చేసిన అన్యాయానికి గాను మృణాల్ ఠాకూర్‌కు స్టేజ్ మీది నుంచి సారీ చెప్పాడు. మృణాల్ కథానాయికగా నటించిన డెకాయిట్ సినిమా ప్రి రిలీజ్ ఈవెంట్‌కు అతిథిగా వచ్చిన సుమంత్.. సీతారామం ప్రస్తావన తెచ్చాడు. ఆ సినిమాలో రామ్‌ను దూరం చేసినందుకు గాను తాను సీతకు క్షమాపణలు చెప్పానని.. ఆ నేపథ్యంలో ఒక సన్నివేశం తీశారని.. కానీ ఎడిటింగ్‌లో భాగంగా, తప్పనిసరి పరిస్థితుల్లో ఆ సన్నివేశం తీసేశారని సుమంత్ వెల్లడించాడు. కాబట్టి ఆ సినిమాలో సీతకు క్షమాపణలు చెప్పలేకపోయినందుకు.. ఇప్పుడు ఈ స్టేజ్ మీది నుంచి సీతకు మనస్ఫూర్తిగా సారీ చెబుతున్నానని సుమంత్ వ్యాఖ్యానించాడు. అంతే కాక.. సీతారామంలో చేసిన అన్యాయానికి బదులుగా తన చెల్లెలు సుప్రియ ప్రొడ్యూస్ చేసిన డెకాయిట్ మూవీలో మృణాల్‌కు అవకాశం ఇప్పించానని కూడా సుమంత్ వ్యాఖ్యానించాడు. సీతారామం లాగే డెకాయిట్ సైతం మృణాల్ కెరీర్లో మైల్‌స్టోన్ మూవీగా నిలుస్తుందని సుమంత్ ధీమా వ్యక్తం చేశాడు. ఇక తన చెల్లెలు సుప్రియ గురించి మాట్లాడుతూ.. ఆమెను అందరూ వైలెంట్ ప్రొడ్యూసర్ అనుకుంటారని.. కానీ అది నిజం కాదని, ఆమె మనసు వెన్న అని సుమంత్ పేర్కొన్నాడు. డెకాయిట్ ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే.


# అల్లరి నరేష్.. ఇప్పుడు ఇలా..



ఒకప్పుడు తెలుగు ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించి, ప్రతి ఇంట్లోనూ అభిమానులను సంపాదించుకున్న నటుడు అల్లరి నరేష్. తన తొలి చిత్రం 'అల్లరి' సర్ప్రైజ్ హిట్ అయి, తన ఇంటి పేరుగా మారిపోయింది. తర్వాత ఎన్నో కామెడీ సినిమాలతో అతను అలరించాడు. ఒక దశాబ్దం పాటు నరేష్‌కు ఎదురే లేకపోయింది. నరేష్ సినిమాలంటే కడుపుబ్బ నవ్వుకోవచ్చని అన్ని వర్గాల ప్రేక్షకులూ థియేటర్లకు వెళ్లేవాళ్లు. తన ఫ్లాప్ సినిమాలు కూడా డబ్బులు తెచ్చిపెట్టేవి. నిర్మాతల పాలిట కల్ప తరువులా ఉండేవాడు నరేష్. తనతో సినిమా తీస్తే మినిమం గ్యారెంటీ అన్నట్లుండేది. కానీ ఒక దశ దాటాక తన కామెడీ సినిమాలు జనాలకు మొహం మొత్తేయడం మొదలుపెట్టింది. దీంతో వరుస ఫ్లాపులు ఎదురై కామెడీనే వదిలేయాల్సిన పరిస్థితి తలెత్తింది. కొన్నేళ్ల ముందు రూటు మార్చి 'నాంది' రూపంలో పూర్తి సీరియస్ మూవీ చేశాడు నరేష్. అది మంచి ఫలితాన్నందుకుంది కానీ.. తర్వాత చేసిన ఈ తరహా సినిమాలేవీ ఫలితాన్నివ్వలేదు. ఉగ్రం, ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం, ఆ ఒక్కటీ అడక్కు, 12 ఏ రైల్వే కాలనీ.. ఇలా ప్రతి సినిమా ఫ్లాపే అయింది. దీంతో ఇప్పుడు ఏం చేయాలో పాలుపోని స్థితికి చేరుకున్నాడు అల్లరోడు. తన చివరి సినిమా 'ఆల్కహాల్' విడుదలకే నోచుకోకుండా పక్కన పడిపోయింది. దాని సంగతేమో తేల్చకుండా నరేష్ కొత్త సినిమాను మొదలుపెట్టాడు. ఆ చిత్రమే.. కనకదుర్గ. ఈసారి సక్సెస్ కోసం నరేష్ ఇంకో రూట్లోకి వెళ్తున్నాడు. టైటిల్‌కు తగ్గట్లే ఇది భక్తి రస చిత్రమట. నరేష్ నుంచి ఇలాంటి సినిమాను అస్సలు ఊహించలేం.
కానీ ఇప్పుడు దేవుడు వెర్సస్ దుష్టశక్తి అంటే జనం ఊగిపోతున్నారని ఈ రూట్లోకి వెళ్తున్నట్లుంది. ఈ చిత్రానికి సీనియర్ రైటర్ బీవీఎస్ రవి కథ అందించడం విశేషం. చిత్ర నిర్మాతల్లో కూడా ఆయనొకరు. సత్యదేవ్‌తో '47 డేస్' అనే సినిమా, నరేష్ అగస్త్యతో 'వికటకవి' అనే వెబ్ సిరీస్ తీసిన ప్రదీప్ మద్దాలి ఈ చిత్రానికి దర్శకుడు. కాజల్ చౌదరి అనే కొత్తమ్మాయి కథానాయికగా నటిస్తోంది. మరి ఈ ప్రయత్నమైనా అల్లరి నరేష్‌కు విజయాన్నిస్తుందేమో చూడాలి.

# 'వారణాసి' ట్రాక్‌లోనే ఉన్నట్లే..

ఇప్పుడు ఇండియన్ సినిమాలో తెరకెక్కుతున్న చిత్రాల్లో మోస్ట్ అవైటెడ్ అంటే.. 'వారణాసి'నే. ఎన్నడూ లేని విధంగా ఒక ఇండియన్ సినిమా కోసం హాలీవుడ్ ప్రముఖులు కూడా ఎదురు చూడడం ఈ చిత్రానికే జరుగుతోంది. 'ఆర్ఆర్ఆర్'తో ఇంటర్నేషనల్ ఆడియన్స్‌ను మెప్పించడం ద్వారా తన కొత్త చిత్రంపై వాళ్లూ అంచనాలు పెట్టుకునేలా చేశాడు రాజమౌళి. రామాయణ గాథ జరిగిన త్రేతాయుగానికి.. భవిష్యత్ కాలమానానికి.. ఇంకా అనేక అంశాలకు ముడిపెడుతూ వెండితెరపై ఒక అద్భుతాన్ని ఆవిష్కరించేలా ఉన్నాడు జక్కన్న. ఇలాంటి భారీ చిత్రంలో విలన్ పాత్ర చేసే అవకాశం మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్‌ను వరించింది. ఈ చిత్రంలో అతను కుంభా అనే పాత్రలో కనిపించనున్న సంగతి తెలిసిందే. గత ఏడాది రిలీజ్ చేసిన తన ఫస్ట్ లుక్ మిశ్రమ స్పందన తెచ్చుకున్నప్పటికీ.. రాజమౌళి ఈ పాత్రను ఆషామాషీగా తీర్చిదిద్ది ఉండడనే భావిస్తున్నారు. ఈ సినిమా విడుదలకు ఏడాది సమయం ఉండగానే పృథ్వీరాజ్ పాత్రకు సంబంధించి చిత్రీకరణ పూర్తి కావడం విశేషం. ఈ విషయాన్ని స్వయంగా పృథ్వీరాజే ఇన్‌స్టాగ్రామ్ పోస్టు ద్వారా వెల్లడించాడు. తన పాత్రకు సంబంధించిన షెడ్యూల్ పూర్తయిందని వెల్లడించిన పృథ్వీరాజ్.. ఇక తాను చీట్ మీల్ తినడానికి సమయం ఆసన్నమైందంటూ ఈ చిత్ర నిర్మాత కేఎల్ నారాయణ ఏర్పాటు చేసిన విందుకు సంబంధించిన ఫొటోను షేర్ చేసి ఆయనకు థ్యాంక్స్ చెప్పాడు. పృథ్వీరాజ్ ఇచ్చిన అప్‌డేట్.. 'వారణాసి' రిలీజ్ డేట్ అందుకునేలా ట్రాక్‌లోనే ఉందనడానికి ఇండికేషన్‌లా భావించవచ్చు. 'వారణాసి' భారీగా విజువల్ ఎఫెక్ట్స్‌తో ముడిపడ్డ చిత్రం.






కాబట్టి పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలకు చాలా టైం పడుతుంది. ఈ పాటికే వీఎఫెక్స్ పని మొదలు కాగా.. వాటిని సమయానికి ఒక కొలిక్కి తేవాలంటే, మిగతా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలనీ ప్లాన్ ప్రకారం నడవాలి అంటే.. సినిమా విడుదలకు కనీసం ఆరు నెలల ముందు షూట్ మొత్తం పూర్తి చేసి ఉండాలి. ఆ లక్ష్యం దిశగా పక్కా ప్రణాళికతో అడుగులు వేస్తున్నాడు జక్కన్న. ఈ ఏడాది ఆగస్టుకల్లా షూట్ పూర్తి కావచ్చని అంచనా వేస్తున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న 'వారణాసి' విడుదల కానున్న సంగతి తెలిసిందే.



# బిజినెస్ న్యూస్



## సీజ్ ఫైర్ ఎఫెక్ట్.. 15 లక్షల కోట్లు పెరిగిన మదుపర్ల సంపద

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. ఇరాన్-అమెరికా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడం, అంతర్జాతీయంగా చమురు ధరలు అమాంతం పడిపోవడంతో సూచీలు (ళశీఎఏ ఘీతీఎవ) దూసుకెళ్లాయి. సెన్సెక్స్ ఏకంగా 2900 పాయింట్లకు పైగా ఎగబాకగా.. నిఫ్టీ ఓ దశలో 24 వేల మార్కును తాకింది. చివరికి 24వేల మార్కుకు కాస్త దూరంలో నిలిచింది. దీంతో మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.15 లక్షల కోట్లు పెరిగి రూ.445 లక్షల కోట్లకు చేరింది. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాల నేపథ్యంలో సెన్సెక్స్ ఉదయం 77,290.63 వద్ద (క్రితం ముగింపు 74,616.58) భారీ లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం అవే లాభాలు కొనసాగాయి. ఇంట్రాడేలో 77,627.15 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 2946.32 పాయింట్ల లాభంతో 77,562.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం ఇంట్రాడేలో 24,025.15 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 873.70 పాయింట్ల లాభంతో 23,995.45 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 92.59గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ స్టాక్స్ మినహా మిగిలిన అన్ని స్టాక్స్ లాభాల్లో ముగిశాయి. ఇండిగో టాప్ గెయినర్‌గా నిలిచింది. ఎటర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, అదానీ పోర్ట్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, మారుతీ, అల్ట్రాటెక్ సిమెంట్, టైటాన్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్అండ్‌టీ, ఇండిగో స్టాక్స్ 5 నుంచి 8 శాతం మేర లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 94 డాలర్ల వద్ద



కొనసగుతుండగా.. బంగారం 4788 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. అటు ఆసియా-పసిఫిక్ మార్కెట్లు కూడా బుధవారం లాభాల్లో కొనసాగుతున్నాయి. దక్షిణ కొరియా కోస్పి 6 శాతానికి పైగా పెరిగింది. జపాన్ నిక్కీ 5శాతం, హాంకాంగ్ హాంగ్‌సెంగ్ 3 శాతం మేర పెరిగాయి. అమెరికా మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిశాయి.

మార్కెట్ల ర్యాలీకి కారణాలివే..

ఇరాన్-అమెరికా మధ్య రెండు వారాల పాటు కాల్పుల విరమణకు ఒప్పందం కుదిరింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొలిక్కి వచ్చే అవకాశం ఉందన్న అంచనాలను మార్కెట్ సెంటిమెంట్‌ను బలపర్చాయి.

ఇటీవల 95 డాలర్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన రూపాయి ఆర్‌బీఐ చర్యలతో కోలుకుంది. నేటి ట్రేడింగ్‌లో 47 పైసలు పెరిగి 92.59కు చేరుకుంది.

ట్రంప్ సీజ్‌ఫైర్‌తో అంతర్జాతీయంగా చమురు ధరలు భారీగా దిగొచ్చాయి. బ్రెంట్ క్రూడ్ ధర ఈ ఒక్క రోజే దాదాపు 16 శాతం తగ్గి 95.06కు పడిపోయింది. యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియెట్ క్రూడ్ దాదాపు 20 శాతం తగ్గింది.

వృద్ధికి ఆటంకాలు, ద్రవ్యోల్బణ భయాలు ఉన్నప్పటికీ ఆర్‌బీఐ కీలక వడ్డీరేట్లను పెంచకుండా ఉండటం కూడా స్టాక్ మార్కెట్లకు కలిసొచ్చింది.

## అమెజాన్‌లో మళ్లీ 14వేల లేఆఫ్‌లు..



ఇంటర్నెట్ డెస్క్: ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి పెద్దఎత్తున ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది వచ్చే నెలలో దాదాపు 14వేల మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ఆసియా బిజినెస్ అవుట్‌లుక్ వెల్లడించింది. మేలో చేపట్టనున్న ఈ తొలగింపుల్లో అమెజాన్ వెబ్ సర్వీసెస్, రిటైల్‌తో పాటు మానవ వనరుల విభాగాలలోని ఉద్యోగులపై ప్రభావం పడనుందని నివేదికలు తెలిపాయి. అయితే ఈ విషయంపై అమెజాన్ ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. 2025 చివరి నాటికి అమెజాన్ 14వేల ఉద్యోగులను తొలగించగా.. ఈ ఏడాది జనవరిలో 16వేల మందిపై వేటు వేసింది. ఇటీవల వేలాది మంది ఉద్యోగులను తొలగించిన కంపెనీల్లో ఒరాకిల్, మైక్రోసాఫ్ట్, టీసీఎస్, యాక్సెంచర్ ఉన్నాయి. మెటా సైతం 15వేలమంది ఉద్యోగులను తొలగించడానికి యోచిస్తున్నట్టు సమాచారం. ఇదీ చదవండి: పెరగనున్న

## పెరగనున్న హ్యుందాయ్ కార్ల ధరలు




దక్షిణకొరియా ఆటో మొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్ కార్లపై ధరలు పెంచనున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు అన్నిరకాల మోడళ్లపై 1శాతం వరకు ధర పెంచుతున్నట్టు, కొత్త ధరలు మే నుంచి అమల్లోకి రానున్నట్టు పేర్కొన్నారు. "వివిధ వ్యయాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ధరల సవరణ చేపట్టాల్సి వచ్చింది. కార్లలో వేరియంట్లు, మోడళ్ల ఆధారంగా వాటి ధరలు పెరిగే అవకాశం ఉంటుంది. వినియోగదారులపై భారం మోపాలనే ఉద్దేశం సంస్థకు లేదు. అందువల్లే స్వల్ప మొత్తంలో ధరలు పెంచేందుకు ప్రణాళిక రూపొందించాం" అని ఆటో మొబైల్ సంస్థ పేర్కొంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో నాలుగో త్రైమాసికంలో 2,08,275 యూనిట్లు అమ్ముడయ్యాయి. గత త్రైమాసికంతో పోలిస్తే ఇది 8.7శాతం ఎక్కువ. ఇప్పటివరకు దేశీయంగా జరిగిన విక్రయాల్లో ఇదే రికార్డు అని కార్ల తయారీ సంస్థ హ్యుందాయ్ తెలిపింది.

## వరుసగా రెండోసారి.. ఆర్‌బీఐ వడ్డీరేట్లలో మార్పుల్లేవ్




రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక వడ్డీరేట్లను మరోసారి యధాతథంగా ఉంచింది. ఈమేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బీఐ నిర్వహించిన తొలి ద్వైమాసిక సమీక్ష ఇదే. ఫిబ్రవరిలో జరిగిన సమీక్షలోనూ ఈ వడ్డీరేట్లను ఆర్‌బీఐ యధాతథంగా ఉంచిన సంగతి తెలిసిందే. అయితే, గతేడాది మాత్రం వీటిని పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. ఆ తర్వాత డిసెంబరులో మరో పావుశాతం తగ్గించింది. దీంతో గతేడాది మొత్తంగా రెపో రేటు 1.25 శాతం వరకు దిగొచ్చింది.

ఆర్‌బీఐ ప్రసంగంలోని కీలక అంశాలివే..

ప్రపంచ ఆర్థికవ్యవస్థకు అనూహ్య సవాళ్లు ఎదురవుతున్నాయి. భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు వృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయి.

2026-27 ఆర్థిక సంవత్సరానికి వృద్ధి రేటు 6.9 శాతంగా నమోదుకావొచ్చని అంచనా వేస్తున్నాం.

చమురు ధరల్లో పెరుగుదల ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపించనుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రిటైల్ ద్రవ్యోల్బణం 4.6 శాతంగా ఉండొచ్చు. ఏప్రిల్ 3వ తేదీ నాటికి భారత ఫారెక్స్ నిల్వలు 696.1 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

# ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా 'సీఎస్ఆర్ అవార్డు'ను అందుకున్న

## ఆర్‌హెచ్ఐ మాగ్నెసైటా ఇండియా రీజియన్ ఆపరేషన్స్ హెడ్ అభిషేక్ శర్మ





**విశాఖపట్నం, ఏప్రిల్ 08 (నేటి మనదేశమ్) :** ఉన్నత శ్రేణి రిఫ్రాక్టరీ ఉత్పత్తులు, సిస్టమ్స్ మరియు సొల్యూషన్స్‌ను తయారు చేసే మరియు సరఫరా చేసే ప్రముఖ సంస్థ అయిన ఆర్‌హెచ్ఐ మాగ్నెసైటా, రాష్ట్రంలోని పి4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్ట్‌నర్‌షిప్) కార్యక్రమానికి చేసిన ప్రభావవంతమైన కృషికి గాను, ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ప్రతిష్టాత్మక 'సీఎస్ఆర్ అవార్డు'ను అందుకుంది. ఈ అవార్డును గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు ప్రదానం చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలలో సమ్మిళిత మరియు సుస్థిర అభివృద్ధి కోసం కంపెనీ చేస్తున్న నిరంతర ప్రయత్నాలకు గుర్తింపుగా, కంపెనీ తరపున ఇండియా రీజియన్ ఆపరేషన్స్ హెడ్ అభిషేక్ శర్మ ఈ అవార్డును అందుకున్నారు. ఆర్‌హెచ్ఐ మాగ్నెసైటా విద్య, ఆరోగ్య సంరక్షణ, గ్రామీణ పరివర్తన, నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి వంటి కీలక రంగాలలో ప్రత్యేక దృష్టితో సీఎస్ఆర్ కార్యక్రమాలను చేపడుతోంది. సహకార మరియు సమాజ కేంద్రీకృత విధానం ద్వారా, వెనుకబడిన ప్రాంతాలలో దీర్ఘకాలిక సామాజిక-ఆర్థిక పురోగతిని సాధిస్తూ, నిత్యావసర సేవల లభ్యతను మెరుగుపరచడానికి ఈ సంస్థ కృషి చేసింది. ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో ఫైర్ క్లే మరియు హై అల్యూమినా రిఫ్రాక్టరీల తయారీలో ప్రత్యేకత కలిగిన ఒక కీలక ఉత్పాదక కేంద్రాన్ని కూడా నిర్వహిస్తోంది. ఈ సంస్థ చేపట్టిన కార్యక్రమాల ఫలితంగా వెంకటపురంలోని పాఠశాలలు పునరుద్ధరించబడి, ఉన్నతీకరించబడ్డాయి. తద్వారా అభ్యాస వాతావరణం మెరుగుపడటంతో పాటు, తక్కువ ఆదాయ కుటుంబాల విద్యార్థులకు అవసరమైన విద్యా వనరులతో మద్దతు లభించింది. ఆరోగ్య సంరక్షణ రంగంలో, RHI మాగ్నెసిటా భాగస్వామ్యాల ద్వారా గ్రామీణ ప్రాంతాలకు సేవలను బలోపేతం చేసింది. అలాగే అనకాపల్లిలోని ఎన్.టి.ఆర్. ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్ వెయిటింగ్ హాల్, బేబీ ఫీడింగ్ రూమ్, డీ-అడిక్షన్ మరియు పునరావాస కేంద్రం, మరియు మార్చురీ వంటి ఆధునిక సౌకర్యాలను జోడించి, దాని ఉన్న తీకరణకు దోహదపడింది. పారిశుధ్యం, తాగునీటి వ్యవస్థలు మరియు ప్రజా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం వంటి సామాజిక అభివృద్ధి ప్రయత్నాలు జరిగాయి. అదే సమయంలో, ప్రభుత్వ ఐటీఐలలో పరిశ్రమకు అవసరమైన యంత్రాలను అందించడం ద్వారా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. ఇవి యువతకు ఆచరణాత్మక శిక్షణను అందించి, వారి ఉపాధి అవకాశాలను పెంచాయి. సమిష్టిగా, ఈ కార్యక్రమాలు 12,000 మందికి పైగా గ్రామస్థులపై సానుకూల ప్రభావాన్ని చూపాయి మరియు 1,000 మందికి పైగా విద్యార్థులకు మద్దతునిచ్చాయి, తద్వారా సుస్థిరమైన మరియు సమ్మిళిత సమాజ అభివృద్ధి పట్ల కంపెనీ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించాయి. ఆర్‌హెచ్ఐ మాగ్నెసిటా ఇండియా లిమిటెడ్ చైర్మన్, ఎండీ & సీఈఓ అయిన పర్మోద్ సాగర్ మాట్లాడుతూ, "ఈ గుర్తింపు, విస్తృత సమాజంపై సానుకూల ప్రభావాన్ని సృష్టించడానికి ఆర్‌హెచ్ఐ మాగ్నెసిటా యొక్క అంకితభావానికి మరియు ప్రయత్నాలకు నిదర్శనం. ఆర్‌హెచ్ఐ మాగ్నెసిటాలో, మేము మా సీఎస్ఆర్ కార్యక్రమాలను సమాజ అవసరాలు మరియు రాష్ట్ర ప్రాధాన్యతలతో అనుసంధానించడం ద్వారా స్థిరమైన ప్రభావాన్ని సృష్టించడానికి కట్టుబడి ఉన్నాము. అర్థవంతమైన భాగస్వామ్యాలు క్షేత్రస్థాయిలో నిజమైన మార్పును తీసుకురాగలవనే మా నమ్మకాన్ని ఇది బలపరుస్తుంది. విద్య, ఆరోగ్య సంరక్షణ, గ్రామీణ పరివర్తన మరియు నైపుణ్యాభివృద్ధి ద్వారా పటిష్టమైన సమాజాలను నిర్మించడానికి మేము కట్టుబడి ఉన్నాము." అని అన్నారు

# దక్షిణ భారతదేశం కోసం తమ కొత్త ప్రచారానికి ముఖచిత్రంగా

## రుక్మిణి వసంత్‌ను ఎంచుకోవడం ద్వారా,

## సహజ రత్నాల విభాగంలో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిన తనిష్క్

**- ఈ అక్షయ తృతీయ వేళ, పెట్టుబడి నుండి నిత్యజీవిత వ్యక్తీకరణ వరకు బంగారం పరిణామం చెందుతోంది**




**విశాఖపట్నం, ఏప్రిల్ 08 (నేటి మనదేశమ్) :** పవిత్రమైన అక్షయ తృతీయ పండుగ సమీపిస్తున్న తరుణంలో, టాటా సంస్థకు చెందిన భారతదేశపు ప్రముఖ ఆభరణాల బ్రాండ్ అయిన తనిష్క్, సహజ రత్నాల విభాగంలో తమ తాజా ఆభరణాలను రుక్మిణి వసంత్‌తో కలిసి ఆవిష్కరించింది. దక్షిణ భారతదేశంలో ఎల్లప్పుడూ రత్నాలు, కేవలం అలంకరణకు మించినవి; అవి సంప్రదాయం, గుర్తింపు మరియు నిత్యజీవితపు సొగసుకు ప్రతీకలు. దక్షిణ భారతదేశంలో తనిష్క్ యొక్క కొత్త ముఖ చిత్రంగా రుక్మిణి వసంత్ ఆధునిక దక్షిణ భారత ఆభరణాలకు ప్రతిరూపంగా నిలుస్తున్నారు. సహజసిద్ధమైన సొగసు మరియు ఉల్లాసకరమైన ఆధునికతతో 'హ్యూస్' స్ఫూర్తికి ప్రతిరూపంగా నిలుస్తున్నారు. వ్యక్తిత్వం, శాశ్వతమైన సౌందర్యం కలిసే తాజా కలెక్షన్ ఇది. ఈ అక్షయ తృతీయ నాడు బంగారాన్ని అనుభవించే విధానాన్ని 'హ్యూస్' కలెక్షన్ సరికొత్తగా ఆవిష్కరిస్తోంది. ఇది సాంప్రదాయ, పెట్టుబడి-ఆధారిత కొనుగోళ్లకు అతీతంగా, భావవ్యక్తీకరణకు మరియు ధరించడానికి ఉద్దేశించిన ఆభరణాల వైపు తీసుకువెళ్తుంది. విలక్షణమైనప్పటికీ, సరసమైన ఫైన్ జ్యువెలరీని కోరుకునే వారి కోసం రూపొందించబడిన కొత్త 'హ్యూస్' కలెక్షన్, బంగారంలో సమకాలీన రంగుల కథలను చాటిచెప్పే ఒక ప్రత్యేకమైన డిజైన్ శైలితో ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. దీని ప్రారంభ ధర రూ. 35,000. శిల్ప రూపాలు, ప్రకాశవంతమైన రత్నాలు మరియు ప్రతి రంగులోని లోతును వెల్లడి చేసే కచ్చితమైన కోతలను ఇది ఒకచోట చేర్చింది. ప్రతి ఆభరణం రంగును తన కేంద్రంగా చేసుకుంది. కొత్త కలెక్షన్ గురించి టైటాన్ కంపెనీ లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ శ్రీమతి పెల్కి షెరింగ్ మాట్లాడుతూ "దక్షిణాది యొక్క గొప్ప సౌందర్య వారసత్వంలో లోతుగా పాతుకుపోయినప్పటికీ, అదే సమయంలో స్పష్టంగా సమకాలీనంగా ఉండే ఒక దృక్కోణం ద్వారా, ఆధునిక భారతీయ మహిళ సహజ రత్నాలతో ఎలా మమేకమవుతుందో తాము పునఃసృష్టిస్తున్నాము. ఆభరణాలు వ్యక్తిగత గుర్తింపుకు ఒక విస్తరణగా మారుతున్న ఈ తరుణంలో, రత్నాలు తమ గాఢమైన రంగు మరియు ప్రత్యేకతతో, ఒక సహజమైన, భావవ్యక్తీకరణ మాధ్యమాన్ని అంది స్తున్నాయి. ఎథ్నో -కంటెంపరరీ భావనతో రూపొందించబడిన తమ మొదటి కలెక్షన్, భారతీయ వేసవి యొక్క ఫ్లూయిడిటీ మరియు ఉత్సాహం నుండి ప్రేరణ పొందింది. ఇది రంగులను గాఢమైన, సున్నితమైన రూపాల్లో తీసుకువస్తుంది. నేటితరం మహిళ ఆభరణాలను ధరించే తీరు- ఎంతో సహజంగా, సౌకర్యవంతంగా, తన సొంత అభిరుచికి అనుగుణంగా - ఉండటాన్ని ఇది ప్రతిబింబిస్తుంది. తాము ఎవరి కోసం డిజైన్ చేసామో ఆ మహిళలాగే, రుక్మిణి కూడా తనదైన ప్రత్యేక శైలితో, ఒదిగి ఉంటూనే, ఈ స్ఫూర్తికి సునాయాసమైన ఆధునికతతో జీవం పోస్తుంది.." అని అన్నారు.

# క్లినికల్ సమస్యల పరిష్కారానికి అందుబాటు స్థాయిలో ఉండే

## మెడికల్ టెక్నాలజీలను రూపొందించే దిశగా అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న


## గీతం, నెదర్లాండ్స్‌కి చెందిన బ్లాక్‌చెయిన్ ఫర్ ఇంపాక్ట్




**విశాఖపట్నం, ఏప్రిల్ 08 (నేటి మనదేశమ్) :**విశాఖపట్నం లోని గీతం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్‌లో మెడ్‌టెక్ ఇన్‌క్యుబేషన్ సెంటర్‌ని ఏర్పాటు చేసే దిశగా గీతం మరియు బ్లాక్‌చెయిన్ ఫర్ ఇంపాక్ట్ అవగాహన ఒప్పందాన్ని (ఎంవోయూ) కుదుర్చుకున్నాయి. సెంటర్ నిర్మాణం, నిర్వహణ కోసం నిర్దిష్ట గ్రాంట్ రూపంలో బ్లాక్‌చెయిన్ ఫర్ ఇంపాక్ట్ తోడ్పాటు అందిస్తుంది. భారత్‌లో వినియోగించే మెడికల్ డివైజ్‌లలో అత్యధిక భాగం దిగుమతయ్యేవే ఉంటున్నాయి. కీలక విభాగాల్లో కొన్ని సందర్భాల్లో 70 శాతం పైగా దిగుమతి చేసుకోవాల్సి ఉండటం సమస్య తీవ్రతను తెలియజేస్తుంది. దీని వల్ల ఆస్పత్రులు నిత్యం సవాళ్లు ఎదుర్కొంటున్నాయి. అయితే, డాక్టర్లు, ఇంజినీర్లు, స్టార్టప్‌లు వేర్వేరు వ్యవస్థల్లో పని చేస్తున్నందున,సమస్యను గుర్తించడం నుంచి తగిన పరిష్కారాన్ని రూపొందించి, వినియోగంలోకి తేవడానికి సంబంధించి స్పష్టమైన మార్గం ఉండటం లేదు. ఫలితంగా కొన్ని సమస్యలకు మాత్రమే ఉపయోగించతగిన పరిష్కారాలు లభిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే పేషంట్ల సంరక్షణ, వైద్య విద్య, మరియు పరిశోధనలు అన్నీ ఒకే వ్యవస్థలో ఉండే విధంగా జీఐఎంఎస్ఆర్ (GIMSR) రూపంలో గీతం ఒక సమగ్ర హెల్త్‌కేర్ మరియు రీసెర్చ్ వాతావరణాన్ని సృష్టించింది. తద్వారా క్లినికల్ సమస్యలను రియల్ టైమ్‌లో గుర్తించి, నేరుగా పరిశోధనలు, అభివృద్ధిపై దృష్టి పెట్టేందుకు వీలవుతుంది. ల "ప్రతి నిత్యం సరళమైన పరిష్కార మార్గాలు ఉండని అనేక సవాళ్లను ఆస్పత్రులు ఎదుర్కొంటూ ఉంటాయి. క్లినిషియన్లు, ఇంజినీర్లు, పరిశోధకులు ఒకే వాతావరణంలో కలిసి పని చేయడం ద్వారా సమస్యలను ఒక పద్ధతి ప్రకారం అధ్యయనం చేసి, పరిష్కరించేందుకు వీలవుతుంది" అని గీతం మెడికల్ సైన్సెస్ ప్రో వైస్-చాన్సలర్ ఙతీ. గీతాంజలి బత్మనాబనే తెలిపారు. ఒకే క్యాంపస్‌లో వివిధ విభాగాలను ఏకతాటిపైకి తెచ్చి, ఈ విధంగా పని చేసేలా గీతం తీసుకుంటున్న చర్యలను బిజినెస్ స్కూల్ డీన్ ఙతీ. రాజ ఫణి పప్పు, గీతం ప్రో వైస్-చాన్సలర్ ఙతీ. గౌతమ రావు వివరించారు. గీతంలోని వైద్యులు, పరిశోధకులు, ఇంజినీర్లకు పేషంట్లు, డయాగ్నోస్టిక్స్, క్లినికల్ డేటాకి నేరుగా యాక్సెస్ లభిస్తుంది. దీనితో వారు వాస్తవ పరిస్థితుల్లో పని చేసేందుకు వీలవుతుంది. తద్వారా సమస్యను గుర్తించడం, పరిష్కారంపై పని చేసేందుకు మధ్య అంతరం తగ్గుతుంది. ప్రోటోటైపింగ్ సదుపాయాలు, మెంటార్‌షిప్, క్లినికల్ సెట్టింగ్?కి యాక్సెస్ తోడ్పాటుతో క్లినిషియన్లు, ఇంజినీర్లు, పరిశోధకులు, స్టార్టప్‌లు ఒకే గొడుగు కింద పని చేస్తూ,ఆస్పత్రిలో గుర్తించిన సమస్యలకు సొల్యూషన్ డిజైన్, ప్రోటోటైపింగ్‌తో పరిష్కారాలు రూపొందించే వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ఎంవోయూ తోడ్పడుతుంది. భారత్‌కి మరింత పటిష్టమైన మెడ్‌టెక్ సామర్థ్యాలు అవసరం. మేక్ ఇన్ ఇండియా మరియు వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను సాధించాలంటే దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడం, అఫోర్డబిలిటీని మెరుగుపర్చుకోవడం కీలకంగా ఉంటాయి. వ్యయాలు మరియు యాక్సెస్ అనేది ఫలితాలను ప్రభావితం చేసే ఆసియా, ఆఫ్రికా, మధ్య ప్రాచ్యంలోని హెల్త్‌కేర్ సిస్టమ్స్‌వ్యాప్తంగా కూడా ఇలాంటి సవాళ్లే ఉన్నాయి.

## జాబిల్లి చెంతకు ఆర్టెమిస్ 2..

# భూమి నుంచి రికార్డు దూరంలోకి



అమెరికా అంతరిక్ష సంస్థ-నాసా చేపట్టిన ఆర్టెమిస్-2 యాత్ర కీలక దశలోకి చేరింది. ఈ మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగాములు చంద్రుడి గురుత్వాకర్షణ పరిధిలోకి ప్రవేశించారు. వారిని తీసుకెళ్లిన ఒరాయన్ వ్యోమనౌక.. 4,06,773కి.మీ దూరం ప్రయాణించి అత్యంత సుదూర మానవ అంతరిక్ష యాత్రగా రికార్డు సృష్టించింది. 1970లో అపోలో 13 ప్రయాణించిన దూరం కంటే ఇది 2,500 కి.మీ అదనం కావడం గమనార్హం. ఈ క్రమంలోనే 'లూనార్ ఫ్లైబై' దశ చోటుచేసుకోనుంది. ఆ విన్యాసంతో ఒరాయన్.. చందమామను దాటి 6,400 కిలోమీటర్లు దూరం వెళుతుంది. ఈ క్రమంలో.. మనకు ఎప్పుడూ కనిపించని చంద్రుడి రెండో పార్శ్వాన్ని వ్యోమగాములు క్లిక్‌మనిపిస్తారు. చంద్రుడి చుట్టూ ప్రయాణం పూర్తి చేశాక ఈ వ్యోమనౌక భూమి వైపు మళ్లుతుంది. ఈ నెల 10న పసిఫిక్ మహాసముద్రంలో ల్యాండింగ్ ఉండొచ్చు.

# పవన్ ఖేడా ఇంటికి అస్సాం పోలీసులు



అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ సతీమణికి 3 దేశాల పాస్‌పోర్టులు ఉన్నాయని, దీంతోపాటు ఆమె ఆస్తులను ఆయన అఫిడవిట్‌లో వెల్లడించకుండా దాచి పెట్టారని కాంగ్రెస్ నేత పవన్ ఖేడా ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హిమంత సతీమణి రిణికి భూయాన్, పవన్ ఖేడాపై కేసు పెట్టారు. దీంతో అస్సాం పోలీసుల బృందం నేడు దిల్లీలోని ఆయన నివాసానికి వెళ్లారు. వారు ఆయనను అదుపులోకి తీసుకొని విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసులు పవన్ ఖేడా నివాసానికి వెళ్లేటప్పటికి ఆయన అక్కడ లేకపోవడంతో.. వారు ఆయనకోసం ఎదురు చూస్తున్నారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పవన్ ఖేడా తనపై తప్పుడు ఆరోపణలు చేశారని హిమంత సతీమణి రిణికి భూయాన్ ఫిర్యాదులో పేర్కొన్నారు. భారత్ ఎటువంటి ద్వంద్వ పౌరసత్వాన్ని అనుమతించదని.. కానీ తనకు మూడు పాస్‌పోర్ట్‌లు ఉన్నాయని కాంగ్రెస్ నేత నిరాధార ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న సమయంలో తమ కుటుంబాన్ని అప్రతిష్టపాలు చేసేందుకే కాంగ్రెస్ నేతలు ఇలా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆమె ఆరోపించారు.

# గాజాలో 8 వేల మందికిపైగా చిన్నారులు గల్లంతు



గాజా : 2023 అక్టోబర్ 7న ప్రారంభమైన పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. ఈ దాడుల వల్ల లక్షలాది మంది మరణించారు. 29 నెలలపాటు జరిగిన ఇజ్రాయిల్ దాడుల వల్ల గాజాలో 21,510 మంది మృతి చెందారు. ఇప్పటికీ 8 వేల మంది చిన్నారులు ఆచూకీ లేరు. బాంబుల దాడికి కూలిపోయిన భవనాల శిథిలాల కింద 2,100 మంది చిక్కుకు పోయారని తాజాగా పాలస్తీనా కేంద్రం వెల్లడించింది. వేలాది మంది చిన్నారులు అదృశ్యమవ్వడంపై పాలస్తీనా ఆందోళన వ్యక్తం చేసింది. గాజాలో వివిధ ప్రాంతాల్లో సుమారు 200 మంది మైనర్లు ఆచూకీ లేకుండా అదృశ్యమయ్యారు. ఇజ్రాయిల్ దాడుల వల్లే వారు గల్లంతయ్యారని అనుమానాలున్నాయని పాలస్తీనా కేంద్రం నివేదించింది. ఇజ్రాయిల్ దాడులకు గురైన అత్యంత ప్రభావితమైన ప్రాంతంలోనూ, మానవతా సహాయం కోసం ఎదురుచూసే ప్రదేశాల్లోనూ, ఆహారం కోసం వెతుకున్నప్పుడు గానీ పిల్లలు అదృశమయ్యారని పాలస్తీనా కేంద్రం నివేదిక వివరించింది.

# మణిపూర్‌లో ఉద్రిక్తతలు ..

## బాంబుదాడిలో ఇద్దరు చిన్నారులు మృతి



ఇంఫాల్ : మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్తపరిస్థితులు నెలకొన్నాయి. బిష్ణుపూర్ జిల్లాలో నిరసనకారులకు, పోలీసులకు మధ్య ఘర్షణ చెలరేగినట్లు అధికారులు మంగళవారం తెలిపారు. ఆగ్రహించిన పోలీసులు ఆందోళనకారులపై కాల్పులకు దిగారని అన్నారు. మంగళవారం తెల్లవారుజామున మొయిరాంగ్ ట్రోంగ్లాబి ప్రాంతంలో ఒక నివాసంపై అనుమానిత వ్యక్తులు జరిపిన బాంబుదాడిలో ఐదేళ్ల బాలుడు, ఆరు నెలల చిన్నారి మరణించగా, తల్లికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటనపై ఆగ్రహించిన గ్రామస్తులు ఇంఫాల్ సహా పలు ప్రాంతాల్లో ఆందోళన చేపట్టారు. రహదారులను దిగ్బంధించారు. ఈ ప్రాంతంలో పెట్రోల్ బంక్ సమీపంలోని రెండు ఆయిల్ ట్యాంకర్స్, ట్రక్‌కు నిప్పటించారు. మోయిరాంగ్ పోలీస్ స్టేషన్ సహా ఇంఫాల్ ఈస్ట్, ఇంఫాల్ వెస్ట్ జిల్లాల్లో టైర్లను తగులబెట్టి నిరసన వ్యక్తం చేశారు. బిష్ణుపూర్ జిల్లాలోని కేంద్ర బలగాల శిబిరంపై దాడి చేశారు. ట్రోంగ్లాయోబికి సుమారు 200 మీటర్ల దూరంలో ఈ శిబిరం ఉంది. ఆగ్రహించిన పోలీసులు వారిపై కాల్పులకు దిగడంతో నలుగురు వ్యక్తులు గాయపడ్డారు.

### ఈస్టర్ నాడు నైజీరియాలోని రెండు చర్చిలపై దాడులు : ఏడుగురు మృతి

అబుజా :ఈస్టర్ నాడు నైజీరియాలోని రెండు చర్చిలపై దుండగులు దాడులు జరపగా ఏడుగురు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి అవోన్ జిల్లా కౌన్సిలర్ మార్క్ బావా తెలిపిన వివరాల ప్రకారం.. మొదట నైజీరియాలో ప్రసిద్ధి చెందిన ఎసిడబ్ల్యు చర్చి, సెయింట్ అగస్టిన్స్ కాథలిక్ చర్చిలను గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి చుట్టుముట్టారు. చర్చికి వచ్చిన వారిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పుల వల్ల ఏడుగురు మృతి చెందారు. గ్రామీణ ప్రాంతాల్లో టెలికమ్యూనికేషన్ల మౌలిక సదుపాయాలు సరిగ్గా లేకపోవడం వల్ల భద్రతా దళాలకు త్వరగా ఈ ఘటనకు సంబంధించిన సమచారం అందలేదు. దీంతో దుండగులు రెచ్చిపోయారు.

# భవన నిర్మాణాల్లో నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు

**– విశాఖలో పలు నిర్మాణాలను పరిశీలించిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**
**– కార్మికుల భద్రతకు చర్యలు తీసుకోవాలని, రిజిస్ట్రేషన్లు తప్పక చేయించాలని ఆదేశాలు**



**విశాఖపట్నం, నేటి మనదేశమ్ ప్రతినిధి, ఏప్రిల్ 08 :** భవన నిర్మాణాల్లో భద్రతా ప్రమాణాలు, నిబంధనలు కచ్చితంగా పాటించాలని, కార్మికుల సంక్షేమ చర్యలు తప్పనిసరిగా అమలు చేయాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి హెచ్చరించారు. విశాఖపట్టణం జిల్లాలో జరుగుతున్న భవన నిర్మాణ పనులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన సందర్భంగా ఆయన పలు అంశాలపై ఆదేశాలు జారీ చేశారు. బుధవారం జిల్లాలోని పలు నిర్మాణ ప్రదేశాలను ఆయన పరిశీలించారు. ఎండాడలో ఎం.కె.వన్, సాగర్ నగర్‌లో బూరుగుపల్లి సాగర్, మధురవాడ ఐటీ సెజ్ పరిధిలో నార్త్ స్టార్ గోల్డెన్ వాలీ సంస్థల ప్రాజెక్టులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్మికులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం, చట్టం వారికి కల్పిస్తున్న సౌకర్యాలు, సౌలభ్యాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా లేబర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనిఖీల్లో పలు లోపాలు బయటపడ్డాయని, ముఖ్యంగా అనేక ప్రదేశాల్లో కార్మికులకు కనీస అవసరమైన బాత్రూమ్ సౌకర్యాలు కూడా అందుబాటులో లేవని గుర్తించినట్లు చెప్పారు. కొన్ని చోట్ల కేవలం పేరుకే నిర్మించిన బాత్రూమ్‌లకు తాళాలు వేసి ఉంచడం వల్ల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్మికులు మాస్క్‌లు, గ్లౌజ్‌లు, హెల్మెట్లు, సేఫ్టీ బూట్లు వంటి రక్షణ పరికరాలు వినియోగించడం లేదని గమనించామన్నారు. సిమెంట్, ధూళి మధ్య పని చేసే కార్మికుల ఆరోగ్యానికి ఇది తీవ్రమైన ప్రమాదమని హెచ్చరించామన్నారు. కాబట్టి భద్రతా పరికరాల వినియోగం తప్పనిసరి చేయాలని కార్మిక శాఖ అధికారులను, యజమానులను ఆదేశించినట్లు వివరించారు. మీడియాతో మాట్లాడిన మంత్రి సెస్ చెల్లింపుల విషయంలో కూడా భారీ ఉల్లంఘనలు ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా కొన్ని ఎంవీవీ సంస్థ రూ.10 కోట్ల రూపాయల సెస్ బకాయిలు ఉన్నప్పటికీ చెల్లించకుండా పనులు కొనసాగిస్తోందని గుర్తు చేశారు.

ఇది చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. భవన నిర్మాణ కార్మికుల రిజిస్ట్రేషన్ విషయంలో కూడా నిర్లక్ష్యం ఉందని ఆయన తెలిపారు. కేవలం రూ.110 చెల్లించి జీవితకాలానికి నమోదు చేసుకోవచ్చని, ఈ నమోదు ద్వారా ప్రసూతి సహాయం, వివాహ సహాయం, అంత్యక్రియల ఖర్చులు, సహజ మరణానికి ఆర్థిక సహాయం వంటి పథకాలు లభిస్తాయని వివరించారు. ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తోందని, వాటి ప్రయోజనాలు ప్రతి కార్మికుడికి చేరేలా యాజమాన్యాలు, అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అందువల్ల నిర్మాణ సంస్థలు కార్మికుల నమోదు, సెస్ చెల్లింపులు, భద్రతా నిబంధనలు, ప్రాథమిక సౌకర్యాల కల్పన వంటి అంశాలను కచ్చితంగా అమలు చేయాలని మంత్రి ఆదేశించారు.

నిబంధనలు ఉల్లం ఘించే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

క్షేత్రస్థాయి పర్యటనలో మంత్రితో పాటు ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ వలవాల మల్లికార్జున రావు(బాబ్జీ), కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ రామారావు, విశాఖపట్నం జిల్లా కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ దినేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# జీవీఎంసీ "వేస్ట్ టు వండర్" ఛాంపియన్‌షిప్ పోటీలకు ఆఖరు తేది ఏప్రిల్ 24



**– పనికిరాని స్క్రాప్ వస్తువులతో నగరానికి వన్నె తెచ్చేలా కళాఖండాలు తయారు చేసే వారికి అద్భుత అవకాశం. కళాఖండాలను జీవీఎంసీ కి అందించేందుకు ఆఖరి తేది ఏప్రిల్ 24, 2026.**

**– జీవీఎంసీ అన్ని జోన్లలో పోటీలు నిర్వహణ. 22 లక్షల 50 రూపాయల నగదు బహుమతులు.**

**– ప్రతి జోనుకు ప్రథమ బహుమతి లక్ష, ద్వితీయ బహుమతి 50 వేలు, తృతీయ బహుమతి 25 వేల రూపాయలు, 10 ప్రోత్సాహక బహుమతులు (ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు).**

**– స్వచ్ఛ సర్వేక్షన్ 2025-26 లో భాగంగా దేశంలోనే జీవీఎంసీ మొట్టమొదటి సృజనాత్మక కార్యాచరణ.**

**– అద్భుత కళాఖండాలను సృష్టించేందుకు నగర సృజనాత్మకులు అన్ని జీవీఎంసీ జోన్లలో పాల్గొనవచ్చునని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పిలుపు.**

**విశాఖపట్నం, ఏప్రిల్ 08 (నేటి మనదేశమ్) :** స్వచ్ఛ సర్వేక్షన్ 2025-26 లో జీవీఎంసీ చేపట్టిన సృజనాత్మక కార్యాచరణలో భాగంగా "వేస్ట్ టు వండర్" ఛాంపియన్‌షిప్ పోటీలు దేశంలోనే జీవీఎంసీ మొట్టమొదటిసారిగా నిర్వహి స్తుందని, నగరంలో గల వెల్డింగ్ షాపులు, ఫ్యాబ్రికేషన్ యూనిట్లు, స్వతంత్ర మెటల్ ఆర్టిస్టులు పనికిరాని స్క్రాప్ వస్తువులతో నగరానికి వన్నె తెచ్చేలా కళాఖండాలను తయారు చేసేవారికి అద్భుత అవకాశమని, అద్భుత కళాఖండాలను సృష్టించేందుకు నగర సృజనాత్మకులు అన్ని జోన్లలో అధిక సంఖ్యలో పాల్గొని, సృష్టించిన కళాఖండాలను 2026 ఏప్రిల్ 24వ తేదీలోగా జీవీఎంసీ కి అందించాలని, ప్రతి జోన్లో ప్రథమ బహుమతి గా ఒక లక్ష, ద్వితీయ బహుమతి 50 వేలు, తృతీయ బహుమతి 25 వేలరూపాయలు, 10 ప్రోత్సాహక బహుమతులు (ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు చొప్పున) మొత్తంగా అన్ని జోన్లలో 22 లక్షల 50 రూపాయల నగదు బహుమతులను గెలుచుకోవాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ వివరిస్తూ పనికిరాని స్క్రాప్ వస్తువులను సృజనాత్మకంగా వినియోగించి కళాఖండాలుగా మలచడం ద్వారా నగర సౌందర్యాన్ని పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడడం ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. విశాఖపట్నం లో గల వెల్డింగ్ షాపులు, మెటల్ ఫ్యాబ్రికేటర్లు, స్వతంత్ర మెటల్ కళాకారులు ఈ పోటీలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. పోటీదారులు 80 శాతం ఇనుప స్క్రాప్ మరియు ఆటో వేస్ట్ ఉపయోగించి 4 నుండి 8 అడుగుల శిల్పాన్ని తయారు చేయాలని, జీవీఎంసీ పరిధిలో రిజిస్టర్ అయిన వెల్డింగ్ షాపులు, ఫ్యాబ్రికేషన్ యూనిట్లు, స్వతంత్ర మెటల్ ఆర్టిస్టులకు జీవీఎంసీ అన్ని జోన్లలో ఈ పోటీలు నిర్వహణ జరుగునన్నారు. ప్రతి జోన్ కు మొదటి బహుమతి: రూ.1,00,000/-, రెండవ బహుమతి: రూ.50,000/-, మూడవ బహుమతి: రూ.25,000/- ప్రోత్సాహక బహుమతులు: 10 మందికి ఒక్కొక్కరికి రూ.5,000/- చొప్పున నగదు బహుమతులు మొత్తంగా అన్ని జోన్లకు కలిపి 22 లక్షల 50 వేల రూపాయల బహుమతులు, పాల్గొన్న వారందరికీ ధ్రువీకరణ పత్రాలు అందజేయబడతాయన్నారు. ఈ పోటీలో వెంటనే పాల్గొని ఆఖరి తేదీ అయిన 2026 ఏప్రిల్ 24 లోగా మీరు సృష్టించిన కళాఖండాలను జీవీఎంసీ కి అందించాలని, ఆసక్తి గల ఔత్సాహికులు వెంటనే ఆన్లైన్ లింక్ https://forms.gle/XvAfDTY16UGewMLb7 ద్వారా మీ పేరును నమోదు చేసుకోవాలని, అధికారిక పోస్టర్‌లో అందుబాటులో ఉన్న క్యూ= కోడ్ స్కాన్ చేసి కూడా నమోదు చేసుకోవచ్చునని, మరిన్ని వివరాల కొరకు మీ సమీపంలో గల సచివాలయం వార్డు శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రటరీలను సంప్రదించవచ్చు నన్నారు. నగరంలో మీకంటూ ఒక గుర్తింపుగా ఈ పోటీలో గెలుపొందిన మీరు సృష్టించిన శిల్పాలను జీవీఎంసీకి అందజేయాలని వాటిని విశాఖపట్నంలో గల ప్రధాన రహదారుల కూడళ్లలో పాల్గొన్న కళాకారుల పేరుతో ప్రతిష్ఠిస్తామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా బ్రాండ్ వైజాగ్ మరియు గ్రీన్ వైజాగ్ నిర్మాణంలో మీరు భాగస్వాములు కావచ్చునన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నగర పర్యావరణ పరిరక్షణతో పాటు సృజనాత్మకతకు ప్రోత్సాహం లభిస్తుందని, విశాఖ నగరాన్ని మరింత అందంగా తీర్చిదిద్దడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అర్హులైన వారందరూ ముందుకు రావాలని జీవీఎంసీ విజ్ఞప్తి చేస్తుందని కమిషనర్ తెలిపారు.

# వేసవి తాపానికి ప్రజలకు రక్షణ దిశగా కార్యాచరణ

**– జీవీఎంసీ అన్ని జోన్ల పరిధిలో 198 చలివేంద్రాలు, 52 గ్రీన్ షెల్టర్లు ఏర్పాటుకు చర్యలు.**
**– స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోలు, నివాసిత సంక్షేమ సంఘాలు సామాజిక బాధ్యత తో వేసవిలో రక్షణ చర్యలకు ముందుకు రావాలి.**
**– జీవీఎంసీ అదనపు కమిషనర్ పి. నల్లనయ్య**



**విశాఖపట్నం, ఏప్రిల్ 08 (నేటి మనదేశమ్) :** మహా విశాఖ పట్నం నగర పాలక సంస్థ ఉన్న 10 జోన్లలో 198 చలివేంద్రాలు, 52 గ్రీన్ షెల్టర్ లను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని జివిఎంసి అదనపు కమిషనర్ పి. నల్లనయ్య పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు జీవీఎంసీ సమావేశ మందిరంలో హీట్ వేవ్స్ యాక్షన్ ప్లాన్ పై జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, ప్రాజెక్ట్ డైరెక్టర్ (యు సి డి) , కార్యదర్శి బి.వి. రమణ, మంచినీటి విభాగం పర్యవేక్షక ఇంజనీర్ ఏడుకొండలు, జోనల్ కమిషనర్లు, ఎస్ ఆర్ యు టీమ్ సభ్యులు, నివాసిత సంక్షేమ సంఘాలు, ఎన్జీవో లు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ సూచనల మేరకు రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వడ గాలులను ఎదుర్కొనేందుకు, వేసవి తాపానికి ప్రజలు గురి కాకుండా తగిన జాగ్రత్తలు పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించా లన్నారు. ప్రతి సంవత్స రం వేసవి తీవ్రత పెరుగుతుందని వృద్ధులు, పిల్లలు ,అనారోగ్య సమస్యలతో ఉన్నవారు అత్యవ సరమైతే తప్ప వేసవికాలంలో బయటకు రావద్దని సూచించారు. ఇందుకు అన్ని మాధ్యమాల ద్వారా ప్రజలలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. నగరంలో 198 చలివేంద్రాలు, 52 గ్రీన్ షెల్టర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని జీవీఎంసీ ఏర్పాటుచేసిన చలివేంద్రాలలో తాగునీరుతోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను ప్రజలకు అందించడం జరుగుతుందని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి జీవీఎంసీ యంత్రాంగాన్ని సంప్రదిస్తే చలివేంద్రం ఏర్పాటుకు సహకరిస్తామని స్వచ్ఛంద సంస్థల వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాలలో చల్లని మజ్జిగ పంపిణీ, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయాలని సూచించారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పై , వడదెబ్బ తగిలిన మనిషికి ప్రథమ చికిత్స చేయు విధానంపై ప్రజలలో అవగాహన కల్పిస్తే ప్రాణాపాయ పరిస్థితుల నుండి తప్పించుకోవచ్చు అన్నారు. జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు ఉదయం 5:30 నుండి 10:30 వరకు సాయంత్రం 3 గంటల నుండి 6 గంటల వరకు విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టామని, అలాగే భవన యజమానులు భవన నిర్మాణ కార్మికులకు వారు పనిచేసిన చోట చల్లని తాగునీరు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు. పక్షులు,



అవగాహన కల్పించాలని సూచించారు. హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్ లో చైర్మన్ గా జీవీఎంసీ కమిషనర్, కార్యదర్శిగా అదనపు కమిషనర్ (పబ్లిక్ హెల్త్) ఇతర అధికారులు కమిటీ మెంబర్లగా ఉంటారని అదనపు కమిషనర్ నల్లనయ్య తెలిపారు. జీవీఎంసీ ఏర్పాటు చేసే చలివేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందిస్తామని, స్వచ్ఛంద సంస్థలు ఎవరైనా చలివేంద్రాలను ఏర్పాటు చేస్తే వారికి ఓవర్ ప్యాకెట్లు అందిస్తామని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి తెలిపారు. నీటి విలువలను తెలుసుకొని వేసవిలో త్రాగునీరు వృధా కాకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని పలు స్వచ్ఛంద సంస్థలకు ప్రాజెక్ట్ డైరెక్టర్ (యు సి డి) బి.వి. రమణ సూచించారు. ప్రస్తుతం జలాశయాలలో జులై వరకు సరిపడినంత నీరు సమృద్ధిగా ఉందని ప్రతి ఇంటికి 100 లీటర్లు పైగా తాగునీరు అందిస్తున్నామని, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మంచి నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని పర్యవేక్షక ఇంజనీరు ఏడుకొండలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరు జోనల్ కమిషనర్లు, సహాయక వైద్యాధికారులు, నీటి సరఫరా విభాగం ఇంజనీర్లు,జె ఆర్ నగర్ నివాసిత సంక్షేమ సంఘం ప్రతినిధులు కె.ఎస్.ఆర్.మూర్తి, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్ డి.ఎస్. ఆనంద్, గ్రీన్ క్లైమేట్ ఆర్గనైజేషన్ ప్రతినిధి జేవి రత్నం, పలు స్వచ్ఛంద సంస్థ లు, నివాసిత సంక్షేమ సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

# లలిత కళలలో సత్తా చాటిన గీతం విద్యార్థులు



**సాగర్‌నగర్, ఏప్రిల్ 08 (నేటి మనదేశమ్) :** ఇంజనీరింగ్, సైన్స్ ప్రయోగశాలలో సాంకేతిక పరికరాలతో, కంప్యూటర్‌లతో నిత్యం తలమునకలై కనిపించే విద్యార్థులు అందుకు భిన్నంగా గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ మరియు సోషల్ సైన్సెస్ లోని ఫైన్ అండ్ ఫెర్‌ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా పరిణామ పేరిట నిర్వహిస్తున్న సాంస్కృతిక ఉత్సవంలో తమ సత్తాను చాటారు. గీతం విశ్వవిద్యాలయంలో బుధవారం జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభలో గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికేట్‌లు అందజేశారు. నూతన విద్యా విధానం ద్వారా విద్యార్థులు మేజర్, మైనర్ అంశాలను ఎంపిక చేసుకునే అరుదైన అవకాశం లభిస్తోందన్నారు. గీతం విశాఖ, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో పెద్ద ఎత్తున విద్యార్థులు ఇంజనీరింగ్ వంటి వృత్తి విద్యలు అభ్యసిస్తూనే సంగీతం, నృత్యం, చిత్రకళ వంటి సంప్రదాయ కళలలో శిక్షణ పొందుతున్నారని తెలిపారు. విద్యార్థులు ఇంజనీరింగ్ తదితర డిగ్రీలతో పాటు లలిత కళలలో శిక్షణ పొంది సర్టిఫికేట్‌లను అందుకోవడం వారిభవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నూతన విద్యా విదానంలో భాగంగా ఇంజనీరింగ్, సైన్స్, మేనేజ్‌మెంట్ తదితర కోర్సులు అభ్యసించే విద్యార్థులు మైనర్ సబ్జెక్టుగా ఫైన్ అండ్ ఫెర్‌ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగంలో కోర్సుల ప్రవేశానికి విద్యార్థులు చూపుతున్న ఆసక్తి ఏటా పెరుగుతుండటం సంతోషం కలిగిస్తోందని కార్యక్రమ కోర్డినేటర్ డాక్టర్ కె.మాల్యద ఈ సందర్భంగా వెల్లడించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ మరియు సోషల్ సైన్సెస్ విభాగం డైరెక్టర్ డాక్టర్ ఎస్.సుష్మారాజ్ మాట్లాడుతూ సంప్రదాయ సంగీతం, నృత్యం పట్ల విద్యార్థులు గీతం అందించే శిక్షణతో చక్కటి ప్రతిభ చాటుతున్నారని అభినందించారు. కార్యక్రమంలో భాగంగా పలువురు విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన, శాస్త్రీయ సంగీత కచేరీ, చిత్రకళా ప్రదర్శన ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పలువురు నగర ప్రముఖులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి

## వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు




**ఏలూరు, ఏప్రిల్ 08 (నేటి మనదేశమ్) :** :పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని 2027 నాటికి పూర్తి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. పెనుమంట్ర మండలం మార్టేరు వ్యవసాయ పరిశోధనా సంస్థలో నిర్వహించిన 'మారుతున్న వాతావరణ పరిస్థితులు – సుస్థిర వరి వ్యవసాయం' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్య మంత్రి జగన్ వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. గత ఐదేళ్లలో గోదావరి జిల్లాల్లో కాలువలో కనీసం మట్టి తీయలేదని అన్నారు. గత ఐదేళ్లలో చేసిన రూ. 12 లక్షల కోట్ల అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నామని చెప్పారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను దాదాపు నెరవేర్చామని, ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, భాజపా రాజ్యసభ ఎంపీ పాకా సత్యనారాయణ, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు పాల్గొన్నారు.

Edited, Printed, Published and owned by K.S. Ranga Sayi and published from 8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027 (A.P.) Printed at SKYLINE PRESS, D.N`•.8-272/9/2, VUDA Colony, Gopalapatnam, Visakhapatnam - 530027. (A.P) Ph: 0891-2531616, Email: netimanadesamvizag16@gmail.com